Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను
ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు
J.BHASKER
Managing Director
PH ; 9398191920
P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767
SHADNAGAR

సంపుటి : 01 సంచిక : 152 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 11-06-2025 పేజీలు:12 వెల :2/-

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్..!

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు మాజీ సీఎం కేసీఆర్.. ఏం చెప్పబోతున్నారు..?

2





## జోర్దార్‌గా బోనాలు




- భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు ఇప్పటికే రూ.20కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఉత్సవాలకు 28 ఆలయాలు ముస్తాబు
- కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి అధికారులకు మంత్రులు పొన్నం, కొండా సురేఖ దిశానిర్దేశం

హైదరాబాద్: 28 ఆలయాల్లో ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రావొద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌కు లోటు లేదని, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.20 కోట్లు ఇచ్చామని, బోనాల జాతర ఘనంగా జరపాలని వారు సూచించారు. నిధులు కావాలంటే సిఎం దృష్టికి తీసుకెళ్దామని ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు. బోనాలను విజయ వంతంగా నిర్వహించేలా అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసి ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. ఆషాఢ బోనాల జాతర సందర్భంగా మంత్రులు

మిగితా 2లో

## స్టేడియంలో తొక్కిసలాటకు బాధ్యులెవరు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన కర్ణాటక హైకోర్టు
- 9 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని హుకుంద
- కేసు బదిలీపై కోర్టుకు తెలుపడంలో విధానపరమైన లోపాన్ని ఒప్పుకున్న ఏజీ
- స్పందించేందుకు తగిన వ్యవధి కోరిన ప్రభుత్వం



2లో

## మొహర్రం ఊరేగింపుకు పకడ్బందీ ఏర్పాట్లు: పొన్నం



2

## ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా పక్రియ ప్రారంభం: సీతక్క



2

## మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింధి: కిషన్‌రెడ్డి




హైదరాబాద్: దేశంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని

మిగితా 2లో



## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

హైదరాబాద్ : రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు

మిగితా 2లో

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్..!

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది.ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుధీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు.

కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానే అను చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ అంటూ చెప్పుకొచ్చింది. ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు వేయనుంది కమిషన్.

1. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. అప్పుడు సీఎంగా మీకు ప్రాథమికంగా వచ్చిన సమాచారం ఏంటి?
2. బ్యారేజీ కుంగిపోయిందన్న విషయం తెలియగానే అప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి?
3. బ్యారేజీ కుంగుబాటు తర్వాత ఎందుకని అక్కడికి ఎవరిని వెళ్లనివ్వకుండా రహస్యంగా ఉంచారు?
4. ఈ ప్రశ్నలతో పాటు కాళేశ్వరంలో ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఏంటి?
5. అప్పటి కేబినెట్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేదా? ఉంటే దానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?

ఇలా కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక ప్రశ్నలు అడగనున్నారు కమిషన్ చీఫ్ పీసీ ఘోష్.

మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. జన సమీకరణతో పాటు కేసీఆర్ వెంట కమిషన్ కార్యాలయంలోకి కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు హరీష్ రావు విచారణ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందున్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ నుంచి సచివాలయం రోడ్డు వరకు పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇదిలావుంటే, ఇప్పటికే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ 200మందికి పైగా విచారించి ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలలో కొనసాగిన మాజీ సీఎస్.సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది. ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణతో కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకం పూర్తి కానుంది. మొత్తంగా కాళేశ్వరం విచారణ ఎపిసోడ్‌లో బుధవారం కేసీఆర్ ఎంక్వయిరీ బిగ్ డే గా మారనుంది.

# జోర్దార్‌గా బోనాలు

పలు శాఖల అధికారులతో ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డిజిపి జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట్రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**గత సంవత్సరం మంత్రులకే ఇబ్బంది: మంత్రి కొండా**

ఇబ్బందులు ఎక్కడా రావొద్దని, గత సంవత్సరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కే ఇబ్బంది వచ్చిందని ఈసారి అలాంటిది సంఘటనలు పునరావృత్తం కావొద్దని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆమె తెలిపారు. జూన్ 26వ తేదీన తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుండగా అనంతరం బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయని మంత్రి పేర్కొన్నారు.ఆషాఢ మాసం మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతుండగా చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని మంత్రి తెలిపారు. గోల్కొండ బోనాలు ముగిసిన తర్వాతి వారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారని, ఆ తర్వాతి నుంచి లాల్‌దర్వజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుందని మంత్రి కొండా పేర్కొన్నారు. దేవాలయాలకు ఇచ్చే చెక్‌లను రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులు ఉద్యోగం మాదిరిగా కాకుండా సేవ చేస్తున్నామన్న దృక్పథంతో చేయాలని మంత్రి కొండా తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి పోలీసులు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి కొండా ఆదేశించారు.

**మరో 10 శాతం నిధులు అదనంగా: మంత్రి పొన్నం**

ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2024 యాక్షన్ ప్లాన్ ని సరిచేసుకొని 2025లో ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. గత సంవత్సరం జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. ఈసారి బోనాలకు నూతన దేవాలయాలను జత చేశామని ఈ నేపథ్యంలోనే మరో 10శాతం నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ గత ఏడాది చాలా ఫిర్యాదులు వచ్చాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రశాం తంగా బోనాల ఉత్సవాలు పూర్తయ్యేలా చూస్తామన్నారు. అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండి సమన్వయం చేసుకుంటామని డిజిపి తెలిపారు.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది: కిషన్‌రెడ్డి

అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు.కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు.ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు.

2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు.దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు. తాజాగా జరిగిన అత్యంత దారుణమైన పెహల్గాం దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగంలోకి వెళ్లి ఉగ్ర స్థావరాలను పేల్చి మన వాయుసేన శక్తియుక్తులను ప్రపంచానికి చాటిచెప్పామని చెప్పారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించే దిశగా స్వదేశీ తయారీకి మోదీ సర్కారు ప్రోత్సాహాన్ని అందించిందని అన్నారు. మేకిన్ ఇండియా ద్వారా దేశీయంగా ఉత్పత్తులు తయారు చేసి, ఎగుమతులు పెంచి మన ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టపరిచారు. నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి దేశ విద్యా వ్యవస్థలో చరిత్రాత్మక మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని వెల్లడించారు.రహదారుల నిర్మాణానికి బడ్జెట్లో గత పదేళ్లలో ఏకంగా 500 శాతం మేర నిధులు పెరిగాయని కిషన్‌రెడ్డి చెప్పారు. గత దశాబ్ద కాలంలో 'భారత్ మాల ప్రాజెక్టు' ద్వారా హైవే నెట్ వర్క్, స్మార్ట్ సిటీల అభివృద్ధి, రైలు కనెక్టివిటీ ప్రాజెక్టులకు భారీగా నిధులు పెరిగాయని తెలిపారు. అనుసంధానత విషయంలో హైరా మోడల్ ను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పస్తుతం దేశవ్యాప్తంగా 136 వందేభారత్ రైళ్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని, వీటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని తెలిపారు. 2014లో 71 ఎయిర్ పోర్టులు ఉండగా, గత 11 ఏళ్లలో ఆ సంఖ్య 159కి పెరిగిందని గుర్తు చేశారు. 2014కు ముందు కేవలం 5 నగరాల్లోనే మెట్రో కనెక్టివిటీ ఉండగా 2025 నాటికి దేశవ్యాప్తంగా 23 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా పక్రియ ప్రారంభం: సీతక్క

హైదరాబాద్ : ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు.గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతం లో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది.రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు కేటాయించారని తెలిపారు.పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు.భద్రాచలం లో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చామని స్పష్టం చేశారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బిఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యా పరమైన ఆర్థిక సహాయంలోను రుణాలు అందించి చేయూత ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఏటీఎం కార్డు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జీలు ఉండవని తెలిపారు.సహజ మరణానికి పది లక్షల వరకు ప్రమాద బీమా : సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకుకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు విద్యా రుణం ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవని, అర్బన్ ప్రాపర్టీ, నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు. విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు.తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎండి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం అని, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పీక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని, గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు.పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ : తెలంగాణ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రంలోని వనరులను వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75శాతం టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్‌డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంలో తొక్కిసలాటకు బాధ్యులెవరు?

బెంగళూరు: ఎం. చిన్నస్వామిస్టేడియం వద్ద తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులు, విధాన పరమైన లోపాల విషయంలో కర్ణాటక హైకోర్టు రాష్ట్రప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. తొక్కిసలాట కేసులో సుమోటోగా దాఖలైన పిటిషన్ ను విచారిస్తున్న హైకోర్టు ఈ కేసులో బాధ్యులు ఎవరని నిలదీసింది. జవాబుదారీ తనం కోరింది. విధానపరమైన లోపాలు, జన సమూహం నిర్వహణ, అనుమతులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న జాగ్రత్తలకు సంబంధించి 9 ప్రశ్నలు సంధించింది. తమ ప్రశ్నలకు జవాబు సమర్పించాలని ఆదేశించింది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 1 మంది చనిపోయారు, 50 మందికిపైగా గాయపడ్డారు. ఆ తర్వాత జూన్ 5న హైకోర్టు ఈ ఘటనను సూమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ దుర్ఘటనకు కారణమేమిటో, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలా నివారించాలో తేల్చాలని హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తొక్కిసలాట కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేసినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. అయినా, బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఇంకా అరెస్ట్ లు చేస్తోంది. నిందితులను కబ్బన్ పార్క్ పోలీసు స్టేషన్ ముందు హాజరు పరుస్తున్నారు. కేసుబదిలీ గురించి కోర్టుకుతెలుపడంలో విధానపమైన తప్పుజరిగినట్లు అడ్వొకేట్ జనరల్ అంగీకరించారు.

కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వేసిన ప్రశ్నలు.

1.విజయోత్సవ వేడుకను ఎప్పుడు, ఎవరు ఏ విధంగా నిర్వహించాలని నిర్ణయించారు?
2. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
3 .ప్రజలను క్రమబద్ధీకరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
4. వేదిక వద్ద ఎలాంటి వైద్య ,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు?
5. వేడుక సమయంలో ఎంత మంది ఉండవచ్చునని అంచనా వేశారా?
6.గాయపడిన వారికి వెంటనే వైద్య సహాయం అందించారా? లేకుంటే ఎందుకు?
7. గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి ఎంత సమయం పట్టింది?
8. ఈ తరహా క్రీడా కార్యక్రమం లేదా వేడుకలలో 50 వేలమందికంటే ఎక్కువ మంది వస్తే.. నిర్వహించడానికి ఏదైనా స్టాండర్డ్ ఆపరేటింగ్ పాలసీ ని రూపొందించారా?
9. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏదైనా అనుమతి కోరారా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు దాఖలుకు రాష్ట్రప్రభుత్వం కొంత వ్యవధి కోరింది. సమాధానాలు సీల్ట్ కవర్ లో సమర్పించాలని భావిస్తున్నారు.

నిందితులు తన అరెస్ట్ ల చట్టబద్ధతను సవాల్ చేసేందుకు యత్నిస్తున్నారని, దర్యాప్తు సంస్థలు, అరెస్ట్ ఏజెన్సీల మధ్య వ్యత్యాసాన్ని నిలదీస్తున్నారని. అందువల్ల బహిరంగంగా కోర్టుకు మరిన్ని వివరాలు వెల్లడించలేమని ఏజీ కోర్టుకు నివేదించారు. తొక్కిసలాట కేసులో అరెస్ట్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అధికారి నిఖిల్ సోసలే తన అరెస్ట్ చట్టవిరుద్ధమని కోర్టుకు తెలిపారు. కాగా, ఈవెంట్ నిర్వాహకుడు డిఎన్ ఏ ఎంటర్టైన్మెంట్ నెట్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్.. తన పిటిషన్ లో ముఖ్యమంత్రి అందరినీ సన్మాన సభకు ఆహ్వానించారని తెలిపారు..ఈ కేసులో అడ్వొకేట్ జనరల్ వ్యవధి కోరినందువల్ల, తదుపరి విచారణ తేదీ తర్వాత ప్రకటిస్తారు.

## మొహర్రం ఊరేగింపుకు పకడ్బందీ ఏర్పాట్లు: పొన్నం ప్రభాకర్

/ హైదరాబాద్ : జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఊరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జిహెచ్.ఎంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు.

# కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల వసూళ్ల దందా.. లిక్కర్ సిండికేట్‌తో మందుల సామేల్ బేరాలు!



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ‘ గత ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి గెలిచాను.. నేను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు.. నా డబ్బులు నేను రాబట్టుకోవాల్సిందే.. ఎవ్వరు డబ్బులు ఇవ్వకున్నా వాడిని ఇడిశేదే లేదు’ అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలతో కూడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తుంది. ఇప్పటికే సొంత పార్టీ నేతలతో పొసగక నెలకు ఒకసారి ఎమ్మెల్యేను సొంత పార్టీ నేతలు తూర్పారబట్టడం.. ఇసుక, కాంట్రాక్టులన్నీ ఎమ్మెల్యే కుటుంబమే చేసుకుంటూ పార్టీ కోసం కష్టపడిన వారిని కనీసం పట్టించుకోవడం లేదంటూ రోడ్డెక్కి మరీ ఆరోపణలు చేస్తుండగా తాజాగా మరో వివాదంలో ఎమ్మెల్యే సామేల్ ఇరుక్కున్నారు. లిక్కర్ సిండికేట్ నిర్వాహకుల నుంచి ఎమ్మెల్యే మామూళ్లు అంటూ ఓ వీడియో వైరల్ అవుతున్నది. వైన్స్ యజమానులతో ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆ వీడియో చూస్తే అర్థం అవుతుంది. ఎమ్మెల్యే సామేల్‌తో బేరసారాలాడుతూ లిక్కర్ మాఫియా స్టింగ్ ఆపరేషన్ చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే మామూళ్ల వ్యవహారం బయటపెట్టాలనే ఉద్దేశంతోనే సీక్రెట్ కెమెరాతో సిండికేట్ మాఫియా ఆపరేషన్ చేసిందని ప్రచారం జరుగుతోంది.ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టా రికవరీ కావాలి. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు. డీజిల్‌కు కూడా డబ్బులు లేవు.. ప్రభుత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు%ొ% మీరిచ్చే మామూలు నాకు టీ ఖర్చులకు కూడా సరిపోవు.. అంటూ తన మాట వినని వాళ్ల సంగతి చూస్తానని వైరల్ అవుతున్న వీడియోలో ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం : మాజీ మంత్రి జోగు రామన్న



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎకరాకు పదివేల చొప్పున రైతు బంధు కింద పెట్టుబడి సాయం అందించినట్లు గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల వరకు ఎకరానికి రూ. 6000 చొప్పున పెట్టుబడి అందించిందని మిగతా రైతులకు మొండి చేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పీఎమ్ కిసాన్ సమ్మాన్ పథకం కింద రైతులకు సాయం చేయడం లేదన్నారు. జిల్లాలో జొన్న కొనుగోలు ముగిసినా, ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం డబ్బులు అందించలేదని తెలిపారు. దీంతో రైతులు పంట పెట్టుబడుల కోసం దళారులను ఆశ్రయిస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. వరి నాట్లు వేసే సమయానికి రైతు భరోసా పథకం కింద డబ్బులు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. జిల్లాలో రైతులు పత్తి, కంది, సోయాబీన్ పంటలను సాగు చేస్తారని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా పథకం డబ్బులు మంజూరు చేయడంతో పాటు జొన్నలు విక్రయించిన రైతులకు డబ్బులు అందజేయాలని జోగు రామన్న డిమాండ్ చేశారు.

# అన్నం పెట్టే రైతును మోసం చేయడం సిగ్గు చేటు..



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : పంట కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదంటూ బజార్ హత్నూర్‌లో రైతులు ఆందోళన చేపట్టారు. వానాకాలం పంటకు విత్తనాలు కొందామన్నా తమవద్ద పైసలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భరోసా నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జొన్న పంట కొనుగోలు చేసిన ప్రభుత్వం నెలలు గడుస్తున్నా ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదని బజార్‌హత్నూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నాకు దిగారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జొన్నలను కొనుగోలు చేసిన ప్రభుత్వం ఇన్ని రోజులు గడుస్తున్నా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కనీసం ఖరీఫ్‌లో విత్తనాలు, ఎరువులు కొనడానికి కూడా చేతిలో చిల్లి గవ్వ లేక వ్యాపారుల వద్ద చేయి చాపాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందరు.

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రైతు భరోసా రూ.15 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అన్నం పెట్టే రైతులను మోసం చేస్తే బాగుపడరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు డబ్బుల చంద్ర శేఖర్, చట్ల వినీల్, సాయన్న, విలాస్, శ్రీనివాస్, రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై ఓ మహిళ ప్రసవం..

**వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందే ఈ ఘోరం జరగటం విచారకరం**

**ఈ ప్రసవానికి గల కారణాలు...?**

**ఈరోజు ఉదయం 4.00 గంటల సమయంలో జరిగిన సంఘటన**

**వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఓ మహిళా నడిరోడ్డుపై ప్రసవించడం విడ్డూరకరమని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.**

సత్యమేవ జయతే వికారాబాద్. జిల్లా.వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ ఓ మహిళకు ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. అసలు ఈ మహిళ నడి రోడ్డుపై ప్రసాదించడానికి గల కారణాలు తెలియవలసివుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డు అవతలి వైపు ఈ సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని రోడ్డు పై వెళ్లే వాహనా దారులు పేర్కొన్నారు. ఆ మహిళను ప్రసవానికి ఆసుపత్రిలో ఎందుకు



చికిత్స చెయ్యలేరు...? ఆస్పత్రి ముందు రోడ్డు అవతలి భాగంలో ప్రసవించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ కుటుంబనికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు.

# చందాపూర్ గ్రామంలో బడిబాట పాల్గొన్న ప్రజాప్రతినిధులు





సత్యమేవ జయతే/హత్నూర: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా

ప్రాథమిక పాఠశాల చందాపూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ పాల్గొని గ్రామంలోని బడి ఈడూ పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో నేర్పించాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు సాధన పుస్తకాలు ఇస్తుందని వాటిని సద్వినియోగపరచుకొని విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు. ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాలలో గ్రంథాలయ పుస్తకాలు క్రీడా సామాగ్రిని ఇస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులలో క్రీడలలో రాణించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉచిత దుస్తులు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం వంటి అనేక సదుపాయాలు కలిగినటువంటి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజమల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉదయం రాగి జావా వారానికి మూడు కోడిగుడ్లను మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తుందన్నారు ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తుందని గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరి చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్, అరుణ, గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి, మాణిక్య రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, శేఖర్, మాచునూరి లింగం, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఆయమ్మ యాదమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆన్‌గోయింగ్ పనులు తప్ప కరీంనగర్‌కు చిల్లిగవ్వ అయినా తెచ్చావా? ప్రశ్నించిన బీఆర్ఎస్ లీడర్

సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే ఆన్‌గోయింగ్ పనులు తప్ప ప్రత్యేకంగా కేంద్రమంత్రి బండి సంజయ్ చిల్లిగవ్వ తీసుకురాలేదని బీఆర్ఎస్ కరీంనగర్ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ విమర్శించారు. నగర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రమంత్రిగా బండి సంజయ్ సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ నాయకులు సంబరాలు చేసుకోవడంపై ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. ఈ సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారో చెప్పాలని బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న ఆరేండ్లలో నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క ప్రత్యేక పని తీసుకురాలేని స్వార్థ రాజకీయ నాయకుడు బండి సంజయ్ అని చల్లా హరిశంకర్ మండిపడ్డారు. ప్రభుత్వం చేపట్టిన ఆన్ గోయింగ్ పనులను తాను చేపట్టినట్లు ప్రచారం చేసుకోవడం వారికే చెల్లిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా వందకు పైగా రైల్వే స్టేషన్లను అమృత్ కింద కేంద్ర అభివృద్ధి చేసిందని దానిలో కరీంనగర్ ఎంపిక కావడంలో సంజయ్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాలుగు జిల్లాలుగా మారిందని చిత్తశుద్ధి ఉంటే నాలుగు నవోదయ కేంద్రాలు తీసుకురావాలని, సైనిక్ స్కూల్‌ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజూ రైలు నడిచేలా





చూడాలని అన్నారు.

బీజేపీ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని చల్లా హరిశంకర్ స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి బీఆర్ఎస్‌ను విమర్శించి గెలిచారని అన్నారు. బండి సంజయ్ ఆది నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప అభివృద్ధి ప్రజల సంక్షేమం మాట లేదని విమర్శించారు. ఇప్పటికైనా బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలని సూచించారు.

# గోదావరి నదిలోకి జోరుగా కొత్తనీరు.. కందకుర్తి వద్ద భక్తుల సందడి



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : మండలంలోని కందకుర్తి గ్రామ సమీపంలో గల గోదావరి నదిలో కొత్తనీరు పారుతున్నది. పొరుగున గల మహారాష్ట్రలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దిగువన ఉన్న నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి, హరిద్ర, మంజీరా నదుల కలయికతో ఏర్పడే త్రివేణి సంగమంలోకి కొత్త నీరు ప్రవేశిస్తుంది. ఎండాకాలంలో నీరు లేక ఎడారి తలపించిన గోదారమ్మ మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకొత్త నీరు వచ్చి చేరుతున్నది.

త్రివేణి సంగమంలో పర్వదినాల సందర్భంగా సందర్శకులు కొత్త నీటి ప్రవాహాన్ని ఆస్వాదిస్తున్నారు. ఎండాకాలంలో భక్తులకు సరైన నీరు లేక గుంతల్లో నిలిచిన నీళ్లతోనే పుణ్య స్నానాలు ఆచరించి సరిపెట్టుకున్నారు. కొత్తగా పారుతున్న నీటీలో గడ్డితో తయారు చేసిన తిప్పలో భక్తులు పిండివంటలు తయారు చేసిన నైవేద్యాలను సమర్పించి చల్లంగా చూడు గోదారమ్మ అంటూ గోదారమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు. నదిలో పుణ్య స్థానం ఆచరించారు. పురాతన శివాలయాన్ని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిచారు.

సత్యమేవ జయతే


# భూములు అప్పగించే వరకు నిరంతర పోరాటం..

# రెండో రోజు కొనసాగిన ఆదివాసీల ఆందోళన

సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : తమ భూములు సర్వే చేసి అప్పగించే వరకు నిరవధిక నిరాహార దీక్ష విరమించేది లేదని ఆదివాసులు స్పష్టం చేశారు. అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు సర్వేనెంబర్ 30, 36, 39 లలో రెవిన్యూ శాఖ తమకు పట్టాలి ఇచ్చిన భూమిని అటవీ శాఖ అధికారులు ఆక్రమించుకున్నారని, వెంటనే వాటిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు అశ్వరావుపేట తాసిల్దార్, అటవీశాఖ కార్యాలయల ఎదుట చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజు చేరాయి. ఈ సందర్భంగా ఆదివాసీలు నల్ల రిబ్బన్లతో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా భూముల కోసం ఉద్యమాలు చేస్తున్నామని అయినా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆదివాసీ నాయకులు మనకు నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే హైకోర్టు, జిల్లా కలెక్టర్ భూములు సర్వే చేసి అప్పగించాలని ఆదేశించిన అధికారులలో చలనం కనిపించడం లేదని మండిపడ్డారు. గతంలో పాదయాత్ర చేపట్టినప్పుడు అధికారులు భూములు అప్పగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కొన్ని నెలలపాటు వేచి చూసిన అధికారులు సమస్య పరిష్కరించటం లేదని, దీనిపై మరోసారి ఉద్యమ కార్యాచరణ



రూపొందించుకుని ఈనెల 5వ తేదీని అధికారులకు వినతి పత్రం ఇచ్చామని వివరించారు. 8వ తారీకు దాకా గడువు ఇచ్చామని, 9వ తేదీన సమస్య పరిష్కారం కాకుంటే ఆందోళన చేపడతామని వినతి పత్రంలో స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో మా భూముల కోసం నిరోధక నిరాహారదీక్ష చేపట్టినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు అడిగిన మహిళను దూషించిన కాంగ్రెస్ నేత

స్పత్యమేవ జయతే - మహబూబాబాద్

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కోరిన ఒక సాధారణ మహిళను కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూషించిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే..గుగ్గిళ్ల శ్రీదేవి అనే మహిళ తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరిన సందర్భంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న ఆమెను కర్రె మొహందాన నువ్వేమన్నా పైసలు ఇచ్చినవా? నీకు ఇందిరమ్మ ఇల్లు లేదు, ఏమీ లేదు" అంటూ తీవ్రంగా అవమానించినట్లు బాధితురాలు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ నాయకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వలేని వారికి దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పథకానికి అర్హులైన అనేక మంది ఇళ్ల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితిలో, ఇల్లు అడిగినందుకే మహిళను దూషించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. అధికారుల ప్రకారం.. గుగ్గిళ్ల శ్రీదేవి పేరుపై గతంలో ఇల్లు మంజూరు అయినట్లు, బిల్లులు తీసుకున్నట్టు రికార్డులు ఉన్నాయని పేర్కొన్నారు.



అయితే శ్రీదేవి మాత్రం తాను ఇల్లు కట్టలేదని, ఈ విషయం తనకు పూర్తిగా తెలియదని, తన పేరును వాడుకుని ఎవరో కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, బాధితురాలికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పథకాల్లో అవకతవకలు, పేదలపై దౌర్జన్యానికి పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



స్పత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల్ : శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి, సామర్థ్యం కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. మంగళవారం చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కుర్రం నీలా దేవి, రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్‌లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమై, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని, అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా ప్రభుత్వం ధృడనిశ్చయంతో ముందుకెళ్లాలని తల్లిని ప్రార్థించినట్లు చైర్మన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, డిఎస్పీ మొగలయ్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఈవో పురేందర్, అలంపూర్ తహసీల్దార్ మంజుల, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను సహించేది లేదు : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



స్పత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఐడీవోసీ సమావేశపు హాల్ నందు ఎస్సి, ఎస్టీ, సభ్యులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలతో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల జాతుల వారితో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో దళితులపై దాడులు జరుగుతున్నప్పటికీ, దాడులకు పాల్పడ్డ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బక్కి వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడుతున్న వారితో పాటు వారికి వత్తాసు పలుకుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రతినెల 30వ తేదీన గ్రామాల్లో పౌరహక్కుల సమావేశం నిర్వహించి, అందులో అందర్నీ భాగస్వామ్యం చేయాలన్నారు.

రాజోలి ఎస్సై దళితుల పట్ల వివక్ష చూపుతున్నాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీకి గ్రామస్తులు వ్యతిరేకంగా పోరాడుతుంటే ఎస్సై యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ గ్రామస్తులపై తప్పుడు కేసులు నమోదు చేశాడని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఎస్పీ శ్రీనివాసరావుకు కమిషన్ ఆదేశించింది.

అందుకు స్పందించిన ఎస్పీ విచారణ అధికారిగా డీఎస్పీని నియమించి నివేదిక వచ్చిన తర్వాత ఎస్సైపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషన్‌కు తెలియజేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలు సేకరించారా అని కలెక్టర్‌ను కమిషన్ చైర్మన్ వెంకటయ్య ప్రశ్నించారు. దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక తమకు సమర్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి కుల వివక్షతను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. దళితులకు సంబంధించి సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలని, ఇతర వాటికి ఖర్చు చేస్తే అటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, రాంబాబు, శంకర్, నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎస్పీ టి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ జెడి లక్ష్మి నారాయణ,

## హాస్టల్ భవనానికి మరమ్మతులు చేపట్టాలి : బొట్ల నరేష్



సత్యమేవ జయతే - నల్లబెల్లి నల్లబెల్లి : శిథిలావస్థకు చేరిన బీసీ హాస్టల్ భవనానికి మరమ్మతులు చేపట్టాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. అలాగే నూతన భవనం మంజూరు అయ్యేంతవరకు బీసీ హాస్టల్ విద్యార్థులను ఎస్సీ హాస్టల్లోకి మార్చాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ జిల్లా అధికారి పుష్పాలతకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడం వలన విద్యార్థులు భయం గుప్పెట్లో ఉంటూ ఎప్పుడు భవన పైనుండి పెచ్చులు ఊడి పడతాయని భయంతో కాలం వెలదీసే పరిస్థితి నెలకొందన్నారు.

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న క్రమంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు హాస్టల్ భవనం శిథిల వ్యవస్థ ఉండడంతో హాస్టల్లో ప్రవేశం పొందేందుకు సానుకూలంగా లేకపోవడంతో విద్యార్థులు వేరొక చోటకు వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. అధికారులు నూతన భవనం ఏర్పాటు చేసేంతవరకు నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న ఎస్సీ హాస్టల్ భవనంలోకి మార్చి హాస్టల్ విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా బీసీ సంక్షేమ జిల్లా అధికారిని ద్వారా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షులు శనిగపురపు రాజేంద్రప్రసాద్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్, శ్రీకాంత్ భరత్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



సత్యమేవ జయతే - జనగామ జనగామ : గ్రామ ప్రజలందరిని అమ్మవారు చల్లగా చూడాలని, తల్లి దయతో వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయం మార్కెట్ మాజీ చైర్మన్లు గాడి పెల్లి ప్రేమలత రెడ్డి, బాల్దే సిద్ధి లింగం, నాయకులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఎలబోయిన కొమురయ్య, వరాల రమేష్ యాదవ్, ఉల్లెంగుల సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



సత్యమేవ జయతే - జనగామ జనగామ : గ్రామ ప్రజలందరిని అమ్మవారు చల్లగా చూడాలని, తల్లి దయతో వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయం మార్కెట్ మాజీ చైర్మన్లు గాడి పెల్లి ప్రేమలత రెడ్డి, బాల్దే సిద్ధి లింగం, నాయకులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఎలబోయిన కొమురయ్య, వరాల రమేష్ యాదవ్, ఉల్లెంగుల సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : కలెక్టర్ సిక్తా పట్నాయక్



సత్యమేవ జయతే - నారాయణపేట

నారాయణపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమస్యలను పరిష్కరించడానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

మంగళవారం మరికల్ మండలంలోని మాధవరం, చిత్తనూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమస్యల గురించి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూభారతి చట్టం ద్వారా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ రైతులకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి రసీదు ఇవ్వాలని సూచించారు. అనంతరం చిన్నచిన్న సమస్యలను రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తాసిల్దార్, డీటీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకోటి, డిటి బీబీ హజ్ర, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది రవి, విష్ణు, రమేష్, శివ, చరణ్, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

మంగళవారం 10 జూన్ 2025

## రైతు భరోసా డబ్బులు చెల్లించండి..

## అచ్చంపేటలో సీపీఐ ధర్నా



సత్యమేవ జయతే – అచ్చంపేట్

అచ్చంపేట్ : రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 7500 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీసు ఎదుట సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీసులో ఉన్న జూనియర్ అసిస్టెంట్ శంకరయ్య, ఆంజనేయులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి కార్యదర్శి పి. గోపాల్, తాలూకా నాయకులు ఎస్. మల్లేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఎకరాకు రూ. 7500 ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా రైతు భరోసా డబ్బులు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత యాసంగి సీజన్లో 50 లక్షల మంది రైతులకు నాలుగు ఎకరాల లోపు ఉన్నవారికి రూ. 4366 కోట్లు రైతుల ఖాతాలలో వేసి చేతులు దులుపుకున్నారనీ ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 15 రోజులు అవుతున్నందున రైతులందరూ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

అదేవిధంగా అర్హులైన పేదలందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డి బాలచంద్రయ్య, గౌరయ్య, ఎన్ తిరుపతమ్మ, రైతులు పెంటయ్య, వెన్నెల ఆనంద్, ధర్మశీల జంగయ్య, డి లింగం, జై బక్కయ్య, శాంతమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



సత్యమేవ జయతే – జనగామ జనగామ : మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం జనగాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు.

అనంతరం మండలంలోని పేదింటి విద్యార్థులకు తమ కళాశాలలో రాయితీపై ఉన్నత విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు. దాంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎర్రకోకుల జస్వంత్, బెడిద వీరేశం ఉన్నారు.

## ఫోన్‌లో మాట్లాడొద్దని మందలించిన తల్లిదండ్రులు.. ఇద్దరు యువతుల ఆత్మహత్య





సత్యమేవ జయతే – బషీరాబాద్ బషీరాబాద్ : అంతసేపు ఫోన్‌లో ఎవరితో మాట్లాడుతున్నావని తల్లిదండ్రులు మందలించడమే పాపమైంది. తల్లిదండ్రులు తిట్టారనే మనస్తాపానికి గురై ఇద్దరు యువతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఏపీ, తెలంగాణలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనల వివరాలు ఇలా ఉన్నాయి.

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో నివాసం ఉంటున్న రాకేశ్ కుమార్ దంపతులిద్దరూ ప్రైవేటు కంపెనీల్లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కూతురికి పెళ్లి చేయగా.. చిన్న కూతురు తేజస్విని (19) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుంది. ఈ మధ్యకాలంలో తేజస్విని ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడటం తల్లిదండ్రులు గమనించారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి 11 గంటలు దాటిన తర్వాత కూడా అలాగే ఫోన్‌లో మాట్లాడుతుండటంతో తల్లిదండ్రులు మందలించారు. ఫోన్లు మాట్లాడటం తగ్గించాలని సూచించారు. తల్లిదండ్రులు కోప్పడ్డారనే తేజస్విని మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం తల్లిదండ్రులు ఎవరి పనులకు వారు వెళ్లగా.. సోదరుడు కూడా బయటకు వెళ్లాడు.

అదే సమయంలో ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు వచ్చిన టెక్నీషియన్ రాకేశ్‌కు ఫోన్ చేయగా.. తాను ఇంట్లో లేనని, తన కూతురు తేజస్వినికి ఫోన్ చేయాలని నంబర్ ఇచ్చాడు. టెక్నీషియన్ ఫోన్ ఎంతకీ లిఫ్ట్ చేయకపోవడంతో మళ్లీ రాకేశ్‌కు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో రాకేశ్ పక్కింట్లో ఉండే లక్ష్మీకి ఫోన్ చేసి, ఇంట్లోకి వెళ్లి చూడమని చెప్పగా తేజస్విని అప్పటికే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. కంగారుపడిపోయిన లక్ష్మీ వెంటనే విషయాన్ని తేజస్విని తల్లిదండ్రులకు చెప్పింది. అనంతరం స్థానికుల సాయంతో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు తేజస్విని అప్పటికే మరణించిందని తెలిపారు. మృతురాలి తండ్రి రాకేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు ఏపీలోని అన్నమయ్య జిల్లాలో కూడా 16 ఏళ్ల యువతి ఆత్మహత్య చేసుకుంది. మదనపల్లెకు చెందిన గఫూర్–హసీనా దంపతుల కుమార్తె మస్తానీ (16) ఎనిమిదో తరగతి చదువుకుని ఇంట్లో ఉంటుంది. తల్లిదండ్రులు ఇద్దరూ పనులకు వెళ్లి తిరిగొచ్చేసరికి, మస్తానీ ఫోన్‌లో మాట్లాడుతూ ఉండటంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన యువతి.. బాత్‌రూమ్‌లోకి వెళ్లి చున్నీతో ఉరేసుకుంది.

# భూ సమస్యల పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సులు : కలెక్టర్ ప్రతీక్ జైన్



సత్యమేవ జయతే – కోడంగల్ కోడంగల్ : భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం మండలంలోని రావులపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ విజయ కుమార్, సిబ్బందక్ రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సులు : కలెక్టర్ ప్రతీక్ జైన్



సత్యమేవ జయతే – కోడంగల్ కోడంగల్ : భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం మండలంలోని రావులపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ విజయ కుమార్, సిబ్బందక్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు..

## బడిబాటలో ఉపాధ్యాయులు



సత్యమేవ జయతే – టేక్మల్ టేక్మల్ : ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను నిర్వహిస్తున్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం బడిబాటను నిర్వహించారు. టేక్మాల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజులైన ఉపాధ్యాయులు ఉంటారని.. ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు అమిరోద్దీన్, మాధవీలత, రమాదేవీ, గౌతమిశైల, సింధూర, అశోక్, లావణ్య, అస్ర ఉన్నారు.

# బస్తీ దవాఖానాల్లో మళ్లీ జీతాల సంక్షోభం.. 2 నెలలుగా వేతనాలు అందక ఉద్యోగుల వెతలు




సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : బస్తీ దవాఖానాలలో మళ్లీ జీతాల సంక్షోభం మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా బస్తీ దవాఖానాలలో గత 2 నెలలుగా జీతాలు రావడం లేదు. ప్రతి బస్తీ దవాఖానాలో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక స్టాఫ్ నర్స్, ఒక సపోర్టింగ్ స్టాఫ్ ఉంటారు. అయితే గత 2 నెలలుగా వీరికి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నెలంతా కష్టపడి కొలువులు చేస్తూ 10 వ తారీఖు వరకు జీతాలు పడకపోతేనే ఇబ్బందులు పడే ఉద్యోగులకు 2 నెలల 10 రోజులు గడిచినా జీతం ఊసే లేకపోవడంతో ఉసూరుమంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. పేద ప్రజలకు ఆరోగ్య భరోసా ఇస్తూ.. నిత్యం రోగులకు సేవలందిస్తూ.. ఆరోగ్య తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బస్తీ దవాఖానలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. వైద్య రంగంలో కీలకంగా వున్న బస్తీ దవాఖానాలను పట్టించుకోక పోవడంతో గతంలో కూడా సంబంధిత వైద్యులు రోడ్డెక్కిన సందర్భాలున్నాయి.

– నలిగిపోతున్న వేలాది మంది వైద్యులు.. సిబ్బంది..

బస్తీ దవాఖానాలలో గత 2 నెలలుగా వేతనాలు అందక వేలాది మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో 169 బస్తీ దవాఖానాలలో 1 మెడికల్ ఆఫీసర్, 1 స్టాఫ్ నర్స్, 1 సపోర్టింగ్ స్టాఫ్ తో కలుపుకుని 500 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో సుమారు 300.. రాష్ట్ర వ్యాప్తంగా 450 బస్తీ దవాఖానాలున్నాయి. ఆయా దవాఖానాలలో 1300 మందికి పైగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వేతనాల వెతలతో అల్లాడిపోతున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం వీరిని పట్టించుకోక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

ఉద్యోగులకు సమస్యలు వస్తే ఉద్యోగ సంఘాలు.. జూనియర్ డాక్టర్లకు అన్యాయం జరిగితే జూడాల ఆర్గనైజేషన్ లు కదిలి వస్తాయి.. కానీ బస్తీ దవాఖానాలకు ఒక యూనియన్ కానీ ఇతర సంఘాలు కానీ లేకపోవడంతో వేతనాల సమస్యలను ఎవరికీ చెప్పుకోలేని స్థితిలో వున్నారు. అమ్మ అయినా అడగనిదే అన్నం పెట్టదంటారు. ఇక బస్తీ దవాఖానాల తరపున అడిగే వారు లేకపోవడంతో ఈ విషయం అధికారులకు చెప్పుకునే వారు కరువయ్యారు. గతంలో బస్తీ దవాఖానాలలో జీతాలు రాక తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయానికి చేరుకుని అక్కడ సమీక్ష సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తమ గోడును వెళ్లబోసుకున్న వైద్యులతో మీకు ఇన్ని నెలల నుంచి జీతాలు రావడం లేదని నాకు తెలియదని ఆమాత్యులు తాపీగా సెలవిచ్చారు. ఇన్ని నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులు ఏమి తింటున్నారు.. ఎలా పనులు చేస్తున్నారు అని అడిగే వారు లేకపోవడంతో బస్తీ దవాఖానాలలో నాణ్యమైన వైద్య సేవలు సైతం కరువయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్తీ దవాఖానాలకు వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# బర్త్ డే కేక్ కట్ చేసి తిరుపతిరెడ్డిని ఆశీర్వదించిన కేటీఆర్, హరీష్‌రావు





సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆశీర్వదించారు. తిరుపతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కేటీఆర్, హరీశ్‌రావులను హైదరాబాద్‌లోని వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేయించి తిరుపతిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానాలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు చంద్రమోహన్‌గౌడ్, నయీం, గౌష్ ఖురేషి, జయరాజు, మధు, కిరణ్, రాములు, నాగరాజు, సుఫీ, నవీన్, కిష్టయ్య, బాలేష్, రవీందర్, కిరణ్‌గౌడ్, మాయ మల్లేశం, ఆంజనేయులు, సతీష్‌రావు, రంజీత్, మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం





సత్య మేవ జయతే నారాయణ ఖేడ్‌భారతీయ జనతా పార్టీ నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి వి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పత్రిరీ రామకృష్ణ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 15 వార్డులలోని రోడ్లు మరమ్మత్తు, బైపాస్ రోడ్డు నూతన రోడ్ల నిర్మాణం మురికి కాలువలు శుభ్రపరచడం మరియు కరెంటు స్తంభాల వద్ద పిచ్చి మొక్కలు మరియు స్తంభాల వద్ద నీళ్లు నిలువ ఉండడం జరుగుతున్నది కావున స్తంభాల వద్ద మరమ్మత్తు నిర్మించాలని తగు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్. బీజేవైఎం నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్. నారాయణఖేడ్ ప్రధాన కార్యదర్శి సాయందర్. వెంకట్ రెడ్డి. సగనాకర్. మేకల జ్ఞానేశ్వర్. మడపతి లోకేష్. తదితరులు పాల్గొనడం జరిగింది

## తక్కువ యూరియా వాడడం వలన సాగు ఖర్చులను తగ్గించవచ్చు.. రైతులకు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తల..



సత్యమేవ జయతే/హత్నూర:ఏరువాక కేంద్రం సంగుపేట్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల కంది ఆధ్వర్యంలో హత్నూర మండలం పన్యాల గ్రామంలో మంగళవారం రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వలన సాగు ఖర్చులను తగ్గించవచ్చని అవసరం మేరకు రసాయలను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు, పంట మార్పిడి వల్ల అధిక లాభాలు పొందగలమని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, ఏరువాక కేంద్రం వైపి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు,

### ఘనంగా ఉపాధ్యాయుడు చార్ల మనయ్య జయంతి



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు చార్ల మామయ్య జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు ఎక్కించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పిఆర్టియు రాష్ట్ర నాయకులుగా ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిక అందించడంలో ఎంతగానో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా ఉంటూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఘనత ఆయనకె దక్కుతుందన్నారు. మానయ్య మన మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు మణిదీప్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, రాజేందర్, సాయికుమార్, శివరాజ్, కొట్టంల వెంకటేశం, ఎండి అజీజ్, ఆంజనేయులు, గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

## తడి చెత్త మరియు పొడి చెత్త అవగాహన





వికారాబాద్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ యేసు దాస్.... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... 100 రోజుల ప్రణాళికలో భాగంగా 9 వ రోజు పట్టణం యందు గల వ్యాపార సముదాయాల వారికి వాణిజ్య పన్ను చెల్లింపు మరియు సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన మరియు ఓపెన్ నాలా లో ఉన్న మురుగు నీరు ను తొలగించటం మరియు పట్టణం యందు గల ఫంక్షన్ హాల్ యజమానులకు తడి చెత్త మరియు పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగింది .మరియు గిరిగేట్ పల్లి యందు కుక్క కాటు వలన కలిగే సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో పురపాలక సంఘ కమీషనర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ఏసుదాస్ మరియు ఎనివైరల్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారం సోషల్ మీడియాలో రోడ్డుపై ప్రసవం, రోడ్డుపై యాచకురాలు ప్రసవం అనే శీర్షికన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకట రమణ.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ గారు మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ పవిత్ర ను సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాల్సిందిగా ఆదేశించారు. మాత శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారిని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని విచారించి నివేదిక అందించడం జరిగినది. శ్రీమతి హరిజన్ మౌనిక భర్త రవి, రాళ్ల చిట్టెంపల్లి గ్రామము, దారూర్ మండలం నకు చెందినవారు. వీరు నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుక్కింద ఆరోగ్య ఉప కేంద్రంలో మహిళా ఆరోగ్య కార్యకర్త ద్వారా నమోదు చేయబడి గర్భవతిగా అన్ని రకాల సేవలు పొంది ఉన్నారు. వీరికి మాతా శిశు సంరక్షణ కార్డు కూడా జారీ చేయబడినది. శ్రీమతి మౌనికకు ప్రసవ నొప్పులు రావడం వలన 108 ద్వారా వికారాబాద్ లోని జిజిహెచ్ ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రి సమీపంలో ప్రసవం జరిగినది. వెంటనే 108 సిబ్బంది తల్లిని మరియు నవజాత శిశువును ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగినది. ఆసుపత్రి సిబ్బంది మరియు వైద్యులు తగు పరీక్షలు చేసి శిశు ఆరోగ్యంగా ఉందని నిర్ధారించి, ప్రసవమైన శ్రీమతి మౌనికకు తీవ్ర రక్తహీనత ఉన్నట్లుగా గుర్తించి రెండు యూనిట్ల రక్తం ఎక్కించడం జరిగినది మరియు తగిన చికిత్స చేసి మౌనిక మానసిక స్థితి సరిగా లేనట్టుగా గుర్తించి వికారాబాద్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ కు రెఫర్ చేయడం జరిగినది. గాంధీ ఆసుపత్రిలో శ్రీమతి మౌనిక మరియు నవజాత శిశువు ఆరోగ్యంగా ఉన్నారని వారి కి ఎటువంటి ప్రమాదం లేదని తెలియజేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో అధిక పంటల దిగుబడి : వ్యవసాయ శాస్త్రవేత్తలు



సత్యమేవ జయతే - రామాయంపేట రామాయంపేట : రైతులు వ్యవసాయంలో ఆధునిక పరిజానాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు డా. ప్రతాప్‌రెడ్డి, డా.భాస్కర్, డా.గౌతమిలు పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి విచ్చేసిన కృషి విజాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ పంటల దిగుబడిపై అవగాహన చేపట్టారు.

రైతులు ముందుగా తన వ్యవసాయ పొలాన్ని దుక్కి దున్ని సారవంతం చేసి జీవన ఎరువులైన పచ్చిరొట్ట, జీలుగ, జనుము విత్తనాలను విత్తుకోవాలన్నారు శాస్త్రవేత్తలు. అనంతరం రైతులకు పంటలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ప్రతి రైతు పంటలో విత్తనాలు విత్తుకునే ముందు దుక్కిని కలియ దున్నితే దిగుబడి బాగుంటుందన్నారు. పంటలకు సేంద్రీయ ఎరువులైన జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో పంటల దిగుబడి అధిక సంఖ్యలో వస్తుందన్నారు.

రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు కేంద్రప్రభుత్వం రైతుల కోసం నూతన పద్దతులను ప్రవేశ పెట్టిందని వాటిని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు మధు మంజరి, ఏఈవోలు ప్రవీణ్, సాయికృష్ణ కోనాపూర్ రైతులు కరికె విద్యాసాగర్, మామిడి సిద్దిరాములు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు ఎస్ఐ లకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి



సత్య మేవ జయతే - నారాయణ ఖేడ్2012లో పోలీసు శాఖలో సబ్-ఇన్స్పెక్టర్స్ గా నియామకమైన వెంకట్ రెడ్డి ఎస్ఐ, ప్రసాద్ రావ్ ఎస్ఐ లు గడిచిన 13 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో యస్.హెచ్.ఓ. లుగా విధులు నిర్వహించి, విశిష్ట సేవలందించచారు. సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని, వీరు అందించిన ఉత్తమ సేవలకు గాను ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి కలిస్తూ గౌరవ మల్టీ జోన్- %××% ఐజి వి.సత్యనారాయణ ఐపియస్, ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్, తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, పదోన్నతి పొందిన వెంకట్ రెడ్డి, ప్రసాద్ రావ్ లను ఎస్పీ, అభినందించి, ఇన్స్పెక్టర్ ర్యాంక్ చిహ్నంను ధరింపజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింతగా పెంచే విధంగా కృషి చేస్తూ సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సత్య మేవ జయతే నారాయణఖేడ్ రిపోర్టర్ దత్తు గారు అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి ఆయన పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మనూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నర్సింలు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## విద్యు దాఘాతానికి గురై మేస్త్రి మృతి

సత్యమేవ జయతే - జడ్చర్ల మండలం, మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కరెంట్ షాక్ తగిలి ఓ మేస్త్రి మృతిచెందిన వివరాలు.. కావరమ్మపేటకు చెందిన కొత్తగొల్లా వెంకటయ్య (55)టైల్స్ మేస్త్రి పనిచేస్తున్నారు గోపులపూరికి చెందిన ఓ ఇంట్లో టైల్స్ పనిచేస్తుండగా ప్రమాదవాషత్తు కరెంటే షాక్ కి గురై అక్కడికక్కదే మృతిచెందారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది

# మోదీ పాలనలో దేశ ప్రజలంతా సంతోషంగా ఉన్నారు..

### ఓబిసి మూర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్,

సత్యమేవ జయతే/హత్నూర:భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన సంక్షేమానికి11ఏండ్లు పూర్తి చేసుకుందని. ప్రజాసేవ పట్ల సంకల్పం,కృషి,అంకిత భావాలకు ఒక స్వర్ణయుగమని ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ అన్నారు, మంగళవారం. మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్ లో కార్యశాఖ సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ నాయకులు కలిసి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోది పాలల్లో దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు, ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి, వైపు వేగంగా పురోగమిస్తోందనిఆయన అన్నారు. దేశ ప్రజలజీవితాల్లో



సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్ 1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు.నాయకత్వం స్పష్టంగాఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడుసేవ,భద్రత, సుపరిపాలనలోకొత్త రికార్డులుసృష్టించబడతాని అది కేవలం.మోదీ ప్రభుత్వం నిరూపించిందని.పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. బిజెపి సీనియర్ నాయకులు సత్యం గౌడ్. బిట్ల మహేష్.వరుణ్. హనుమంతు.రాజు.కుమార్ రవి. రాజేష్. గణేష్. నాగరాజు. శ్రీకాంత్. రమేష్. మహేష్. పాండు. సతీష్. రామచందర్. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి.. ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : దేశ సుభిక్షం కోసం భావిభారత సైనికులను అందించేందుకు రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యార్థులు ప్రస్తుత ఏపీలోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో విద్యార్థులు ప్రైవేట్‌గా అడ్మిషన్లు పొంది చదువును పూర్తి చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులను ఇటీవల నాన్‌లోకల్‌గా పేర్కొంటూ సైనిక్ సకూల్ సర్క్యులర్ జారీ చేయడంతో ఇక్కడి విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ కృష్ణా రెడ్డి అన్నారు. అందుకే రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లయితే వారి కష్టాలు తీరి కలలు సాకరమవుతాయని పేర్కొన్నారు. గతంలోనూ అప్పటి బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం సైనిక్ స్కూల్ ప్రస్తావన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సైనిక పాఠశాల పేరెంట్స్ అసోసియేసన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము సాగర్, ఐలయ్య, పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ పురోగతిపై అయోమయం.. గ్రాఫిక్స్ లోనే ముఖ్యమంత్రి కలల ప్రాజెక్టు

సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : ముఖ్యమంత్రి కలల ప్రాజెక్టుగా చెప్పుకునే ఫ్యూచర్ సిటీ పురోగతి అయోమయంలో పడింది. ప్రాజెక్టును ప్రకటించి ఏడాది కావస్తున్నప్పటికీ ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. ప్రాజెక్టు కేవలం గ్రాఫిక్స్‌కే పరిమితమైంది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రకటించి ఏడాది కావస్తుంది. గత మార్చిలో ఎఫ్‌సీడీఏ కోసం 90 మంది ఉద్యోగులతో పోస్టులను కూడా ప్రభుత్వం కేటాయించింది. కానీ ఇప్పటివరకు ఉద్యోగులను సమకూర్చుకోవడంలో డెవలప్‌మెంట్ అథారిటీ అడుగులు ముందుకు వేయడం లేదు. ఇంటర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని నగర శివాలలోని నానక్‌రామ్‌గూడలో ఏర్పాటు చేశారు. కేటాయించిన 90 పోస్టుల్లో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, 56 ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు నియమించుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించలేదు. దీంతో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్నట్లు ఉంది.

- ఫ్యూచర్ సిటీ స్వరూపం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేసింది. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, కందుకూర్, మహేశ్వరం, కడ్తాల్, ఆమనగల్ మండలాల పరిధిలోని 56 గ్రామాలను కలిపి ఫ్యూటర్ సిటీని ప్రకటించింది. ఓఆర్‌ఆర్, కొంగరకలాన్ నుంచి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో ఫ్యూచర్ సిటీని నెలకొల్పాలని భావించింది. అలాగే నాగార్జునసాగర్- శ్రీశైలం రహదారి మధ్యలో 785 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీకి అవసరమైన భూములు కూడా ఇక్కడ అందుబాటులో ఉండడంతో ప్రభుత్వం ఇక్కడే మొగ్గు చూపింది. గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించిన 14 వేల ఎకరాలకు తోడు మరో పదహారువేల ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఫార్మాసిటీ భూములను ఫ్యూచర్ సిటీకి ఎలా వాడుతారు అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇవ్వాల్సిన ఇంటికో ఉద్యోగంపై స్పష్టత లేదు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు గుంట చొప్పున ఇళ్ల స్థలం ఇస్తామని ప్రకటించి ఇంతవరకు ఇవ్వలేదు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే భూములు తీసుకోవాలని రైతులు ఆందోళనకు దిగుతున్నారు.



- గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు అడుగడుగునా అడ్డంకులు

ఫ్యూచర్ సిటీ నిర్మాణాల్లో భాగంగా ప్రభుత్వం మొట్టమొదట ఓఆర్‌ఆర్ కొంగరకలాన్ నుంచి ఆమనగల్ మండలంలోని ఆకుతోటపెల్లి వరకు 330 ఫీట్ల వెడల్పుతో రోడ్డును ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ రోడ్డు ఏర్పాటుకు అవసరమైన భూమిని రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. కానీ భూమి ఇవ్వడానికి రైతులు అంగీకరించడం లేదు. దీంతో భూ సేకరణ కోసం వచ్చిన అధికారులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. మరోవైపు తమ భూములను బలవంతంగా తీసుకోవద్దని రైతులు కోర్టును ఆశ్రయించడంతో స్టే విధించింది. దీంతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు భూసేకరణ అధికారులకు తలనొప్పిగా మారింది.

- అయోమయంలో నాలుగో నగరం..

హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలోనే నాలుగో నగరమైన ఫ్యూచర్ సిటీని నెలకొల్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఫ్యూచర్ సిటీలో ఐటీ పారిశ్రామిక, పర్యాటక, క్రీడ రంగాలతోపాటు మరెన్నో విదేశీ కంపెనీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, ఫ్యూచర్ సిటీ నిర్మాణం రూపకల్పన పూర్తిగా హెచ్ఎండీఏకి అప్పగించింది. అయితే ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్క పని కూడా ప్రారంభం కాలేదు..

- ముందుకు రాని ఉద్యోగులు..

గత మార్చిలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రకటిస్తూ మంత్రివర్గం తీర్మానించింది. చైర్మన్‌గా ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్‌ను నియమించింది. అలాగే 90 ఉద్యోగాలను కేటాయించింది. ఇందులో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, 56 మందిని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ప్రాతిపదికగా తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇప్పటివరకు భర్తీ ప్రక్రియ పూర్తికాలేదు. అయితే రిక్రూట్‌మెంట్‌ను పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

- అంతంతమాత్రంగానే రియల్ ఎస్టేట్..

ఫ్యూచర్ సిటీ పురోగతి లేకపోవడం, ఎలాంటి పనులు ప్రారంభించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పుంజుకోలేదు. ఫ్యూచర్ సిటీ వస్తుందని ముందుగానే భూములు కొనుగోలు చేస్తారని పెద్ద ఎత్తున ఆశించినప్పటికీ క్రయవిక్రయాలు ఏమాత్రం జరగడం లేదు. రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకున్న వారు కూడా నిరాశలోనే ఉన్నారు.

## రెండేండ్లుగా బాత్రురూమ్‌లోనే నివాసం.. పేదింటి దళిత ఒంటరి మహిళకు మంజూరు కాని ఇందిరమ్మ ఇల్లు

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : గత రెండేడ్లుగా స్నానల గదినే అవాసంగా చేసుకొని దుర్భర జీవితం కొనసాగిస్తున్న ఓ పేద కుటుంబానికి చెందిన ఒంటరి దళిత మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాక పోవడంతో బాత్‌రూమ్‌లోనే నివసించే దుస్తుతి నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి నిరుపేద కుటుంబానికి చెందిన దలిత ఒంటరి మహిళ మందాల పోచమ్మ కూలి పనినే జీవనాధారం. గత రెండేడ్ల కిందట వర్షాలకు పెంకుటిల్లు కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయింది. మళ్లీ ఇల్లు కట్టుకునే స్థోమత లేకపోవడంతో గత ప్రభుత్వంలో కేసీఆర్ మంజూరు చేసిన ఇంటికి సంబంధించిన బాత్‌రూంలోనే నివాసం ఉంటుంది.

కాంగ్రెస్ సర్కార్ గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ప్రజా పాలన



సభలో సైతం ఇందిరమ్మ ఇల్లు కోసం దరాఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదు. ఇందిరమ్మ ఇల్లు వస్తదని ఇటీవలే మహిళ సంఘాల్లో రూ.లక్ష అప్పు తీసుకుని బేస్మెంట్ లేవల్ వరకు నిర్మాణం చేసింది. అయితే ఇల్లు మంజూరు కాకపోవడంతో సొంతి కళ నేరవేరలేదు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిల్వ నీడ కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహించారు

సత్యమేనా జయ తే జూన్ 10 శంకర్పల్లి మండలం ప్రభుత్వం ప్రైవేటు చదువు వద్దు బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



సత్యమేవ జయతే - కడ్తాల్ మండలం,రంగారెడ్డి జిల్లాకడ్తాల్ మండల మరియూ అమనగల్ పి ఏ సీ యస్ డైరెక్టర్ బాణావత్ సేవ్యా నాయక్ గారి జన్మదిన వేడుకలు కుటుంబసబ్యలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది సేవ్య నాయక్ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల కు ధన్యవాదములు తెలిపారు

## భూభారతి తోని సమస్యలు పరిష్కారం వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మినారాయణ....





. సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మండలం నారాయణపూర్ పెండ్లి మడుగు ఐనా పూర్ గ్రామాలలో రెవిన్యూ సదస్సు లు జరిగాయి. రైతులు పెద్ద ఎత్తున వచ్చి భూమి సమస్య లు అధికారులకు దరఖాస్తు లు ఇవ్వడం జరుగుతుంది. వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ వారసత్వం పెండింగ్ ఇతర సమస్య లు అధికారులకు చెప్పాలి. అన్నారు.రెవిన్యూ సదస్సును అందరు సద్వినియోగం చేసుకొని పరిష్కారం పొందవచ్చని తెలిపారు.

గ్రామాలలో రైతులు పెద్ద ఎత్తున వచ్చి దరఖాస్తులు అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ అనిత సీనియర్ అసిస్టెంట్ సురేష్ ఆర్ ఐ లు నరేష్ సంజయ్ సిబ్బంది కృష్ణ సంగమేష్ సరోజ సుదర్శన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు.



సత్యమేవ జయతే - జడ్చర్ల మండలం, మహబూబ్ నగర్ జిల్లా రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా మక్తల్ నియోజకవర్గానికి వెళ్తున్న వాకిటి శ్రీహరి గారికి జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఘన స్వాగతం పలికిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు

## త్రాగునీరు సమస్యను పరిష్కరించిన తునికి మాజీ ఎంపిటిసి.



సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లితునికి ఎంపీటీసీ పరిధిలో ని హరిచంద్ తాండ వాసులకు త్రాగు నీరు సమస్య పరిస్కారం కొరకు రెండు సింగల్ ఫేస్ మోటర్స్ ను మండల %ఖీఖీజ% ఫండ్ నుండి శాంక్షన్ చేయించిన మాజీ ఎంపీటీసీ సాజిదా పాషా గారు ఈ కార్యక్రమం లో%నఎ జుజు, ాజు% అరవింద్ గారు కౌడిపల్లి %ఘ్రజజ% సోషల్ మీడియా కోర్డినేటర్ రామాంజనేయులు ఆలయ కమిటీ చైర్మన్ %ు% శ్రీనివాస్ రెడ్డి %ు% గోపాల్ రెడ్డి %ూ% యాదగరి %ంఎ% కాలేద్ తునికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల ప్రభు రాజు గౌడ్ తండా వాసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వాళ్ళు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# మణిపూర్‌లో ఎంతకాలం ఈ మంటలు?

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మళ్లీ మండుతోంది. మెయితీ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ వర్గం కీలక నేత కానన్ సింగ్‌తో పాటుగా మరి కొందరిని శనివారంనాడు అరెస్టు చేయడంతో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. కానన్ సింగ్‌కు మెయితీలలో గట్టి పట్టు ఉంది. అయితే మణిపూర్ హింసాకాండలో పాత్ర ఉందన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. కానన్ సింగ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ఆందోళనకారులు ఆదివారం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు చేశారు. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ కొందరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను రద్దు చేశారు. కొన్ని చోట్ల కర్ఫ్యూను సైతం విధించారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింసాకాండపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో రెండు రోజులుగా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. కేంద్రం పిలుపు మేరకు మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అమిత్‌షాతో చర్చలు జరపడం కోసం సోమవారం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అయితే మణిపూర్ అల్లర్లు ఇప్పటికిప్పుడు మొదలైనవి కావు. గత రెండేళ్లుగా అక్కడ కుకీ గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన మెజారిటీ మెయితీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లలో 260 మందికిపైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే తలదాచుకుని ఉన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సొంతపార్టీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితులు కొలిక్కి రాలేదు.
కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. గత ఫిబ్రవరిలో రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చాక రాష్ట్రం కాస్త శాంతించినట్లు కనిపించినా ఇప్పుడు మళ్లీ హింసాకాండ మొదలైంది. మైదాన ప్రాంతాలకు చెందిన మెజారిటీ మెయితీ తెగ తమకు కూడా గిరిజన హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నారు. దీన్ని కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మెయితీలకు గిరిజన (%ఐతీఱపుశ్రీ వీవటఱ%) హోదా కల్పించినట్లయితే తమ ప్రాంతాలపై వారి ఆధిపత్యం మొదలవుతుందని, తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనేది వారి భయం. అయితే మెయితీలకు గిరిజన హోదా కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2023 మేలో మణిపూర్ హైకోర్టు తీర్పునివ్వడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. మెయితీ తెగకు చెందిన గ్రామాలపై కుకీలు దాడి చేయడం, కుకీలకు చెందిన మహిళలను మెయితీ వర్గం ప్రజలు చెరబట్టడం, పలువురు హత్యకు గురికావడంతో మణిపూర్ అంతటా ఉద్రిక్తత నెలకొంది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ పార్టీకే చెందిన బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పరోక్షంగా ఆయనకు మద్దతుగా నిలిచింది. విపక్షాలన్నీ బీరెన్ సర్కార్‌ను తప్పించాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించి అక్కడి ప్రజలకు భరోసా కల్పించలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన నేతలు మణిపూర్‌లో పర్యటించడానికి యత్నిస్తే అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నించారు. అయితే రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది.
అంటే రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇటీవల మణిపూర్‌కు చెందిన పలువురు బిజెపి ఎంఎల్ఎలు ఢిల్లీలో అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడమే దీనికి నిదర్శనం. మణిపూర్ ఉద్రిక్తతలను కేంద్రం ఇప్పటికీ శాంతిభద్రతల సమస్యగానే చూస్తుండడం విచారకరం. రాష్ట్రంలో రెండు బలమైన తెగల మధ్య కొనసాగుతున్న హింసాకాండకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పని చేసిన భల్లాకు రాష్ట్రంలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉంది.కేంద్రం కూడా రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను పూర్తిగా ఆయనకు అప్పజెప్పింది. అయితే గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినప్పటికీ భల్లా ఇరువర్గాలతో శాంతి చర్చలకు ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు గత రెండేళ్ల కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని మణిపూర్‌లో ఒక్కసారి కూడా పర్యటించకపోవడంపై రాజకీయ పార్టీలేకాక మేధా వివర్గాలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశానికి ప్రధానిగా అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాల్సిన మోడీ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనేది ఎవరికీ అంతుబట్టని విషయంగా మారింది.

# ఐక్యతను పణంగా పెట్టే భద్రత



1873 నాటి బెంగాల్ ఈస్టర్న్ ఫ్రాంటియర్ రెగ్యులేషన్ రూపంలో బ్రిటిష్ కాలం నాటి ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పి) వ్యవస్థ ఇప్పటికీ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరంలాంటి కొన్ని రాష్ట్రాల్లో కొనసాగుతూనే ఉంది. స్థానికేతరులు సాంస్కృతికంగా, భౌగోళికంగా సున్నితమైన ఈ ప్రాంతాల్లో తిరగడాన్ని క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఐఎల్‌పి ఆధునిక ఫెడరల్ ప్రజాస్వామ్యంలోనూ కొనసాగుతుండడంపై చర్చలు రేకెత్తిస్తున్నాయి. నాగాలాండ్‌లో సవరించిన ఐఎల్‌టి నిబంధనలు, అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో కఠినంగా అమలు చేయడం లాంటి తాజా పరిణామాలు భారత రాజ్యాంగం కింద గ్యారంటీ ఇచ్చిన స్వేచ్ఛగా తిరగడం అనే మౌలిక హక్కును చట్టవ్యతిరేకంగా నిరోధిస్తోందా? అనే ఆందోళనలను తీవ్రతరం చేసింది. ఈ వ్యాసం ఐఎల్‌పి సమర్థనీయతను మౌలిక హక్కులపై దాని పరిణామాలు స్థానికేతరులు ఎదుర్కొనే వేధింపులు అన్నిటికీ మించి ఎలాంటి చర్యలు లేకుండా సరిహద్దు రాష్ట్రాలను పరిరక్షించగలమా అనే విస్తృత సమస్యను పరిశీలించనున్నది.
తేయాకు, చమురు, కలప వంటి వనరులు పుష్కలంగా ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇతరుల రాకను పరిమితం చేయడం ద్వారా తమ వాణిజ్య ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కోసం బ్రిటిష్ వాళ్లు ఈ ఐఎల్‌పి విధానాన్ని ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లలో స్థానిక తెగల సాంస్కృతిక ఉనికి, భౌగోళిక సమతుల్యతను పరిరక్షించడం కోసం ఈ వ్యవస్థను అలాగే ఉంచారు. తాజాగా 2019లో మణిపూర్ కూడా ఈ జాబితాలోకి చేరింది. ఈ రాష్ట్రాల వెలుపలి భారతీయ పరిమిత కాలం అంటే పర్యాటకులుగా 1530 రోజుల పాటు ఈ రాష్ట్రాల్లో ప్రవేశించడానికి అనుమతి తప్పనిసరి. విదేశీయులకైతే ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ (పిఎపి) అవసరం. ఇది పొందడం చాలా కష్టం. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ (%దీఱఅస్త్రశ్రీఱసవంప్త, వీఱఅఋతీ%) ల నుంచి ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలకు తనిఖీలు లేని వలసలను నిరోధించడం కారణంగా గిరిజన తెగల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వం పరిరక్షించడానికి, భౌగోళిక మార్పులను నిరోధించడానికి ఈ ఐఎల్‌పి అవసరమని సమర్థించుకోవచ్చు.ఉదాహరణకు దేశీయ పర్యాటకులకు రూ. 200 ఫీజు, దిమాపూర్‌లో కఠినంగా అమలు చేయడం వంటి నాగాలాండ్‌లో ఇటీవల చేసిన మార్పులు బంగ్లాదేశ్‌లో రాజకీయ అశాంతి తర్వాత చట్టవ్యతిరేక వలసల పట్ల ఆందోళనలను ప్రతిబింబిస్తుంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో సరియైన పత్రాలు లేని వలసదారులను గుర్తించడానికి జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడం లాంటి తీవ్రమైన అణచివేతలు భద్రత, భౌగోళిక సుస్థిరత పట్ల రాష్ట్రాల దృష్టిని నొక్కి చెబుతున్నాయి. స్వేచ్ఛగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి, దేశంలో ఎక్కడైనా స్థిరపడడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి), (ఇ) గ్యారంటీ ఇస్తోంది. అయితే గిరిజన తెగలు లేదా ప్రజాప్రయోజనాల పరిరక్షణ కోసం ఆర్టికల్ 19(5) కింద కొన్ని పరిమితులు విధించవచ్చు. కానీ అసమాన నిబంధనావళిని రూపొందించడం ద్వారా ఐఎల్‌పి ఈ హక్కులను ఉల్లంఘిస్తోందని విమర్శకులు వాదిస్తారు. ఎందుకంటే ఐఎల్‌పి రాష్ట్రాలలోని నివసించేవారు దేశంలో ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు.
కాని మిగతా రాష్ట్రాల వారు ఈ ప్రాంతాల్లో ప్రవేశించడానికి బ్యూరోక్రాటిక్ అడ్డంకులు, ఫీజులు లాంటి వాటిని ఎదుర్కోవలసి ఉంటుంది.సమాఖ్య దేశంలో అందరికీ సమాన హక్కులు ఉండాలనే నిబంధన విషయంలో ఈ అసమానత ప్రశ్నలను లేవనెత్తుతోంది. సరిహద్దు ప్రాంతాల ప్రత్యేకమైన సామాజిక సాంస్కృతిక జీవనం, భౌగోళిక సున్నితత్వం దృష్టా స్థానిక తెగల ప్రయోజనాల పరిరక్షణకు ఐఎల్‌పి లాంటి పరిమితులు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే రాజ్యాంగ అధికరణలు 14(సమానత్వం), 15 (వివక్ష రహితం), 21 (జీవించే, స్వేచ్ఛ హక్కు) లాంటి వాటికి ఐఎల్‌పి అడ్డుగా ఉందనే విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకు స్థానికేతరులు అనుమతులు పొందడం, గుర్తింపు పత్రాలు సమర్పించడం, కొన్ని సందర్భాల్లో స్థానిక స్పాన్సర్ షిఫ్ పొందడం లాంటి ఆంక్షలు తమను వేరుగా చూస్తున్నారనే భావనను సృష్టించడమే కాకుండా జాతీయ సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

రక్షణ కోసం ఉద్దేశించిన ఐఎల్‌పి వ్యవస్థ స్థానికేతరులు వేధింపులకు తరచూ దారితీస్తోంది. %ఖతీబఋఎష్ఖుశ్రీఱశ్రీజూ. ఎశీఎ, ఱశ్రీజూ.ఋస్త్రుశ్రీఖఅ.స్త్రశీజ.ఱఅ% లాంటి ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా స్ట్రీమ్‌లైన్ చేసినప్పటికీ దరఖాస్తు ప్రక్రియ చాలా మందికి ఇప్పటికీ ఇబ్బందికరంగానే ఉంది. దరఖాస్తు దారులు ఆధార్, పాన్, లేదా ఓటర్ గుర్తింపు కార్డు లాంటి గుర్తింపు పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, కొన్ని సందర్భాల్లో వసతికి సంబంధించిన ధ్రువీకరణ లేదా స్థానిక రెఫరెన్స్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఒక ఇఐఎల్‌పికి వంద రూపాయలు ఖర్చు అవుతుంది. అదే తక్షణ ఇఐఎల్‌పికి రూ. 400 ఖర్చు అవుతుంది. ఇవి ఆర్థికంగా భారం కూడా. నాగాలాండ్ స్థానిక పర్యాటకుల కోసం రూ. 200, ఇతర కేటగిరిల వారికి ఎక్కువ ఫీజులతో ఫీజుల వ్యవస్థను సవరించింది. ఇది సందర్శకులకు మరింత భారంగా తయారైంది. ఇక అంతర్రాష్ట్ర సరిహద్దుల వెంబడి చెక్ గేట్ల వద్ద తనిఖీల అమలు గందరగోళంగా,భయపెట్టే విధంగా ఉంటున్నాయి.ఆలస్యాలు, ఏకపక్ష తిరస్కరణలు, అదనపు డాక్యుమెంట్లు కోసం డిమాండ్లు లాంటివి ఉంటున్నాయని పర్యాటకులు అంటున్నారు. నాగాలాండ్‌లో వాణిజ్య ప్రాధాన్యత దృష్టా దిమాపూర్ చారిత్రకంగా మినహాయించినప్పటికీ తాజాగా దిమాపూర్, చుమౌకేడిమా, న్యూలాండ్‌లను ఐఎల్‌పి పరిధిలోకి చేర్చడంతో మరింత కఠినమైన తనిఖీలకు దారి తీస్తోంది. దీంతో దిమాపూర్‌ను ట్రాన్సిస్ట్ హబ్‌గా ఉపయోగించుకునే అంతర్రాష్ట్ర పర్యాటకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిబంధనలను ఉల్లంఘించిన వారు జరిమానాలు లేదా వెనక్కి తిప్పి పంపించడం లాంటి శిక్షలు ఎదుర్కోవలసి వస్తోంది. దీంతో నిబంధనలు గురించి తెలియని పర్యాటకులలో ఆందోళన పెరిగిపోతోంది. ఈ వేధింపులు దీనికే పరిమితం కాలేదు. స్థానిక అధికారులు లేదా తెగల నుంచి స్థానికేతరులు అనుమానాలు, వేధింపులు లాంటివి ఎదుర్కోవలసి ఉంటుంది. ఫలితంగా స్థానికేతరులు ఈ రాష్ట్రాల్లో అభద్రతా భావానికి గురవుతున్నారు.ముఖ్యంగా మయన్మార్, బంగ్లాదేశ్, చైనాలతో చొరబాట్లకు వీలున్నాయి. సరిహద్దులు కలిగి ఉన్న రాష్ట్రాల్లో చట్టవ్యతిరేక వలసలను నివారించడానికి, గిరిజన సంస్కృతులను పరిరక్షించడానికి ఐఎల్‌పి అవసరమని దీన్ని సమర్థించేవారు వాదిస్తారు. ఈ వ్యవస్థ పెద్ద ఎత్తున చొరబాట్లను నిరోధించడానికి, సందర్శకులపై నిఘా ఉంచడానికి ఈ రాష్ట్రాలలోని స్థానికులకే పరిమితమైన భూమి హక్కులను పరిరక్షించడానికి తోడ్పడుతుందని వారు అంటారు. అయితే ఐఎల్‌పికి ప్రత్యామ్నాయాలు కూడా స్వేచ్ఛగా తిరగడంపై పరిమితులు లేకుండా ఇలాంటి లక్షాలనే సాధించగలవు. సరిహద్దు భద్రతను పెంచడం, బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థలు, ఇప్పుడున్న వలస చట్టాలను కఠినంగా అమలు చేయడం లాంటివి చట్ట వ్యతిరేక వలసలను నిరోధించగలవు. భౌగోళిక ముప్పులు లేకుండా స్థానిక గిరిజనులు ఆర్థికంగా లబ్ధిపొందే కమ్యూనిటీ ఆధారిత పర్యాటక విధానాలు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించగలవు. బంగ్లాదేశ్‌లో విశాలమైన సరిహద్దులను కలిగి వున్న , ఐఎల్‌పి చట్టాలు లేని అసోం, త్రిపుర లాంటి రాష్ట్రాలు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి), సరిహద్దు గస్తీ లాంటి ఇతర విధానాలపై ఆధారపడుతున్నాయి. అయితే వీటిపైనా కూడా విమర్శలు లేకపోలేదు.చట్టవ్యతిరేక వలసలను నిరోధించడంలో ఐఎల్‌పి సమర్థతపైన కూడా అనుమానాలున్నాయి. దీన్ని అమలు చేస్తున్నప్పటికీ సరియైన పత్రాలులేని వలసదారులకు సంబంధించిన వార్తలు ఇప్పటికీ వస్తున్నాయి. అంతేకాకుండా కార్మికులు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడం, పెట్టుబడులను నిరోధించడం ద్వారా ఆర్థిక ఏకీకరణను ఐఎల్‌పి దెబ్బ తీస్తుందని విమర్శకులు గుర్తు చేస్తున్నారు. ఈశాన్య భారతం అభివృద్ధిని ఇది దెబ్బ తీసిందని వారు వాదిస్తున్నారు. ఒకవేళ దేశంలోని ప్రతి రాష్ట్రం ఐఎల్‌పి లాంటి విధానాన్ని అమలు చేసిన పక్షంలో జాతీయ ఐక్యత, ఆర్థిక ఏకీకరణపై దాని దుష్ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. భారత దేశ సమాఖ్య వ్యవస్థకు హాల్ మార్క్ గా ఉన్న 'ఫ్రీ మూవ్‌మెంట్' తీవ్రంగా దెబ్బ తినడంతో పాటు దేశాన్ని పరిమితమైన జోన్‌లతో కూడిన కూటమిగామార్చివేస్తుంది. అంతేకాకుండా కార్మికులు ఒక చోటి నుంచి ఒక చోటికి వెళ్లడమనేది తగ్గిపోతుంది. ఫలితంగా ప్రాంతీయ అసమానతలు పెరిగిపోతాయి.ఐఎల్‌పియేతర రాష్ట్రాలకు చెందిన చిన్న వ్యాపారులు , కార్మికులు ఈశాన్య రాష్ట్రాల్లో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేశంలోని మిగతా ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. ఫలితంగా వారి జీవనోపాధులు దెబ్బ తింటాయి. ఇలాంటి పరిస్థితి ప్రాంతీయతత్వాన్ని పెంచడంతో పాటు రాష్ట్రాల మధ్య అపనమ్మకానికి కూడా దారి తీస్తుంది. అంతేకాదు సమైక్య భారతమనే రాజ్యాంగదృష్టిని సైతం ఇది నీరు గారుస్తుంది. ఈశాన్య భారతానికి చెందిన ఐఎల్‌పి రాష్ట్రాలు, రక్షిత హోదాల దృష్టా పౌరసత్వ సవరణ చట్టం (2019) లాంటి జాతి విధానాల నుంచి మినహాయించబడ్డాయి. అయితే దేశ వ్యాప్తంగా ఇలాంటి మినహాయింపులు పాలనాపరంగా గందరగోళాన్ని సృష్టించడమే కాకుండా ఫెడరల్ గవర్నెన్స్‌ను బలహీనం చేస్తుంది. ఐఎల్‌పి వ్యవస్థ స్థానిక ఉనికిలను కాపాడడం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మధ్య సున్నితమైన బ్యాలెన్స్‌కు అద్దంపడుతోంది.

గిరిజన సంస్కృతులు, సరిహద్దు భద్రతను పరిరక్షించడమనే దాని ఉద్దేశం సరియైనదే కావచ్చు కాని పర్మిట్ల ప్రక్రియలను హేతుబద్ధం చేయడం, తగ్గించడం, పారదర్శక అమలు ఉండేలా చూడడమనే కొన్ని సంస్కరణలు అవసరమని స్థానికేతరులు ఎదుర్కొంటున్నవేధింపులు లాంటివి చెబుతున్నాయి. డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థలు, సాంస్కృతిక పరిరక్షణ లాంటి ఫండ్స్ లాంటి ప్రత్యామ్నాయాలు కూడా ఇలాంటి పర్మిట్లపై ఆధారపడడాన్ని తగ్గిస్తాయి. సమాఖ్య దేశంలో విధానాలుభిన్నత్వాన్ని గౌరవిస్తూనే ఐక్యతను పెంపొందించాలి. ఇప్పుడున్న రూపంలో ఐఎల్‌పి ఈశాన్య భారతాన్ని మిగతా దేశానికి దూరం చేసేలాగా ఉంది. కొన్ని చర్యల ద్వారా ఫ్రీమూవ్‌మెంట్ స్ఫూర్తిలో రాజీపడకుండానే సరిహద్దు రాష్ట్రాలను పరిరక్షించవచ్చు. దేశ ఐక్యతను పణంగా పెట్టి భద్రత ఉండకూడదనే దానిపై చర్చ జరగాల్సిన అవసరాన్ని ఈ ఐఎల్‌పి చర్చ నొక్కి చెబుతోంది.

# న్యాయవ్యవస్థపై సడలుతున్న నమ్మకం

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టివి ఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాక శీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయ వ్యవస్థ విశ్వసనీయతపై నీలి నీడలు కమ్ముకున్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తి చేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దాని కోసం వడివడిగా అడుగులు వేస్తోంది.అందుబాటులో ఉన్న అన్ని అస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీం కోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీం కోర్టుయే చొరవ తీసుకుని ఇన్ హౌస్ కమిటీ (%ష్ట్రశీబంవ ఎశీఎఱవవ%)ని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్ కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.
ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతమవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానం అనేది రాజ్యాంగంలో ప్రవేశపెట్టబడింది. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్ ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ చైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది.ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండోవంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీ కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పు పడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీం కోర్టు నియమించిన ఇన్ హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి.1991లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వి రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెసు గైర్హాజరుకావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తికాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపిలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది.2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ చైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు.ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు గుసగుసలాడు కుంటున్నారు. రాజ్యాంగపరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయ మూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయక పోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు.మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడం వల్ల పార దర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటు తుండ డమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయా యులకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకు వచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్ తరహాలో సరికొత్త కమిషన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు.

# గజకర్ణ - గోకర్ణ విద్యలు



పరకాయ ప్రవేశ విద్య తెలిసిన శరభుడు, ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుడు.. రత్నాకర మహారాణి కాంతిసేనవల్ల మోసపోయారు. వీరసేనుడనే మహారాజును ఆశ్రయించారు. మహేంద్రజాల విద్య తెలిసిన వీరసేనుడు సైతం కాంతిసేన వల్ల పరాభవం పొందాడు. దాంతో టక్కు- టమార విద్యలు తెలిసిన గజదొంగలను కాంతిసేనపై ఉసిగొల్పాడు వీరసేనుడు.మరోసారి టక్కరి, టమారి రత్నాకర నగరానికి వెళ్లారు. అంతకుముందు వచ్చిన వీరసేనుడి లాంటివాళ్లకు ఆశపెట్టినట్లే.. వీళ్లను కూడా పెళ్లి చేసుకుంటానని మోసపుచ్చింది కాంతిసేన. పెళ్లికి ముందే విద్యలను ధారపోయాలని నియమం పెట్టింది. ఆనక పెళ్లి మాట పక్కనపెట్టి.. ఖైదులో పెట్టించింది.ఆ ఉదంతంతో వీరసేనుడికి పట్టుదల పెరిగింది. కాంతిసేన వద్దనున్న విద్యలకంటే పైస్థాయి విద్యలు కలవారిని ఆశ్రయించి, ఎలాగైనా ఆమెను పరాభవించాలని దీక్ష పూనాడు. శాంబరీ విద్యలు నేర్చిన వారిని వెతుక్కుంటూ దేశాటనం చేయసాగాడు.ఒక అగ్రహారంలో అతనికి జలంధరుడనే బ్రాహ్మణుడు లభించాడు. ఆయనకు గజకర్ణ- గోకర్ణ విద్యలు తెలుసు. మాయా విద్యల్లో ఆ రెండిటికీ పైన విద్యలు లేవు. కానీ, జలంధరుడు మహాతపశ్శాలి. ఆయన తన విద్యలను ఎవరిపైనా ప్రయోగించడు. పరుల సొమ్ముకోసం ఆరాటపడడు. తనకు కలిగినంతలో అందరికీ ఉపకారం చేస్తాడు. పైగా వృద్ధుడు.ఆయనకు కామందకుడనే కుమారుడు ఉన్నాడు. తండ్రి సకల విద్యాకోవిదుడు కాగా, కొడుక్కు మాత్రం చదువు అబ్బలేదు. వీరసేనుడు అతనితో పదిరోజులు స్నేహం చేశాడు. ఒకనాడు..

"మిత్రమా! ఇంతకాలం నువ్వు పెళ్లి చేసుకోలేదేం?! నీకు పిల్లనిస్తామని ఎవరూ రాలేదా?" అని అడిగాడు వీరసేనుడు.

"నాకు నచ్చిన పిల్ల ఇంతవరకూ దొరకలేదు" అని కామందకుడు సమాధానం ఇచ్చాడు.

"నా ఎరుకలో నీకు తగిన సంబంధం ఉంది. ఆమె రత్నాకర నగరానికి మహారాణి. అందంలో రంభ. విద్యలలో సరస్వతి" అని వీరసేనుడు ఇంకా ఏదో చెబుతుండగానే.. "అలాంటి పిల్లే కావాలి.. నాకు అలాంటి పిల్లే కావాలి!" అన్నాడు కామందకుడు.

"కానీ, ఆమెకు పరకాయ ప్రవేశం, మహేంద్రజాలం వంటి విద్యలు తెలుసు. నువ్వు మీ తండ్రిగారిని అడిగి, గజకర్ణ %--% గోకర్ణ విద్యలు సంపాదించుకో. ఆ తరువాత ఆమెను జయించి, పెళ్లాడటం ఎలాగో నేను చెబుతాను" అని వీరసేనుడు ప్రబోధించాడు.

దాంతో కామందకుడు తండ్రి వద్దకు వెళ్లి.. కాంతిసేన గురించి చెప్పాడు. తనకు రెండు విద్యలూ ఇమ్మని అడిగాడు.

"మనకు రాచకన్యలు ఎందుకు నాయనా?! నీలాంటి అల్పప్రజ్ఞావంతుడు అందలం ఎక్కాలని ఆశ పడకూడదు. దొరికిన దాంట్లో సంతృప్తి పడటం నేర్చుకో" అని నచ్చజెప్పాడు జలంధరుడు.

అయినా కామందకుడు వినలేదు. తనకు విద్యలు ఇవ్వకపోతే, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విసిగిపోయిన జలంధరుడు చివరికి అంగీకరించాడు.

"రెండు విద్యలూ భరించే శక్తి నీకు లేదు. కనుక గజకర్ణ విద్య ఇస్తున్నాను. తెలివి గలవాడవైతే ఆ విద్యతోనే అనుకున్నది సాధించుకోగలవు" అని చెప్పాడు.

కామందకుడు సరేనంటూ వీరసేనుడితో కలిసి రత్నాకర నగరానికి వెళ్లాడు. ఊరి బయట విడిది చేసి.. "నా మిత్రులను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పుకోవాలి. లేదా మేం తీసుకోబోయే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుంది" అని కాంతిసేనకు వర్తమానం పంపాడు.

కాంతిసేన వెంటనే తన చెలికత్తె అయిన కేసరిణితో తిరుగు సందేశం పంపించింది.

"ఆర్యా! తమముందు మా మహారాణి తన విద్యలను ప్రదర్శించదు. ఇంతకుముందు వచ్చినవారంతా ఆమెను మోసగించబోయి.. వారే మోసపోయారు. దీనిలో ఆమె తప్పేమీ లేదు. ఆమె ప్రస్తుతం మిమ్మల్ని పెళ్లాడటానికి అంగీకరించింది. ఆమెను చేపట్టి, మీ విద్యలను ఆమెకిచ్చి.. ఆమె విద్యలను మీరు గ్రహించండి" అన్నది కేసరిణి.

"గతంలో మీ మహారాణి చేసిన మోసాలన్నీ నాకు తెలుసు. తాళి కట్టిన తరువాత మాత్రమే.. నా విద్యలను ఆమెకిస్తాను" అని జవాబిచ్చాడు కామందకుడు.

"సరే.. ఏర్పాటు చేస్తాను" అంటూ వెళ్లింది కేసరిణి.

పెళ్లినాడు ఒక దాసికి తన వేషం వేసి పంపింది కాంతిసేన. కామందకునికి ఆ వైనం తెలియక దాసి మెళ్లోనే పుస్తె కట్టాడు. వెంటనే తన విద్యను ఆమెకు ధారపోశాడు. వెనువెంటనే ఆ దాసి, ఆ విద్యను కాంతిసేనకు ఇచ్చేసింది. క్షణం ఆలస్యం లేకుండానే కామందకుడు కారాగారం పాలయ్యాడు.

వీరసేనుడు, అతని మిత్రులు హతాశులై.. ఆ వార్తను జలంధరుని చెవిన వేశారు. ఆయన పాపం కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు. ఆ సమయానికి అక్కడ జలంధరుని శిష్యుడు రత్నపాదుడనే వాడున్నాడు.

"గురువుగారూ! మీ గోకర్ణ విద్యను నాకు ప్రసాదించండి. ఆ విద్య సాయంతో కాంతిసేనను జయించి, మన కామందకుణ్ని రక్షిస్తాను. అలా చేయలేకపోతే నేను తిమ్మరుసు మనవడినే కాదు" అన్నాడు.

"నాయనా! నువ్వు బుద్ధిమంతుడివి. చెప్పిన పని తప్పకుండా చేయగలవని నాకు నమ్మకం ఉంది. నీకిప్పుడే మంత్రోపదేశం చేస్తాను. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా కార్యం చక్కపెట్టుకుని రా" అంటూ జలంధరుడు విద్యను ఉపదేశించాడు.

వెంటనే రత్నపాదుడు బయల్దేరి రత్నాకర నగరానికి వెళ్లాడు. గోకర్ణ విద్యా ప్రభావంతో అక్షౌహిణుల కొద్దీ సైన్యాన్ని సృష్టించాడు. భేరీ భాంకారనాదాలతో సేనావాహిని నగరాన్ని ముట్టడిస్తున్నట్లు మాయ కల్పించాడు.

ఉరుములేని మెరుపులా వచ్చిపడ్డ ఉపద్రవానికి పౌరులందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, పారిపోవడం మొదలుపెట్టారు. కాంతిసేన, 'ఇదంతా నిజం కాదు. ఎవరూ భయపడవద్దు'.. అని అందరికీ నచ్చజెప్పింది. కానీ, ఎవరికీ ధైర్యం చాలలేదు.

కొద్దిసేపటికి సైన్యాలన్నీ మాయమైపోయాయి. ఆ అలజడి నుంచి తేరుకునేంతలోపే భూకంపం పుట్టింది. రత్నాకర నగరం బొంగరంలా తిరగసాగింది. ఇళ్లన్నీ కూలిపోతుండగా పౌరులందరూ హాహాకారాలు చేయసాగారు. ఇంత జరుగుతున్నా రత్నపాదుడు ఎవరికీ కనిపించడం లేదు. జరుగుతున్న దానికి కారణం ఏమిటో, ఈ ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో కాంతిసేనకు అర్థం కావడం లేదు. మరికొద్దిసేపటికి భూకంపం ఆగింది. పడిపోయిన ఇళ్లన్నీ ఎప్పటిలాగే నిలబడ్డాయి.

'హమ్మయ్య!' అనుకునేంత లోగానే ఆకాశం నిండా చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. వర్షానికి బదులుగా పిడుగులు కురవసాగాయి. రత్నాకర నగరం భీకర జ్వాలల్లో చిక్కుకుపోయింది. ఈ మహాప్రళయానికి పౌరులందరూ తల్లడిల్లిపోసాగారు. కలలో వచ్చిన బాధకు ఉలిక్కిపడి మేల్కొనగానే ఏమీ కనిపించని విధంగా.. మళ్లీ కొంతసేపటికి అంతా సద్దుమణిగింది.

పౌరులందరూ కాంతిసేన వద్దకు పోయి.. దీనికి ఎలాగైనా ప్రతిక్రియ చేయాలని మొరపెట్టుకున్నారు.

కాంతిసేన వారికి ధైర్యం చెప్పి.. "మన నగరంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే జాడలు తీసి రండి" అని నాలుగు దిక్కులకూ దూతలను పంపించింది.

అలా వెళ్లిన దూతలు కొందరికి.. ఒక దేవాలయంలో రత్నపాదుడు కనిపించాడు.

"అయ్యా! మీరెవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించారు.

"నేనెవరైతే మీకెందుకు.. నా జోలి మీకేల?" అంటూ వారిని తిరస్కారంగా తోలేశాడు రత్నపాదుడు.

ఆ దూతలు మహారాణికి వార్త నివేదించారు. అప్పుడామె కేసరిణిని అతని మీద ప్రయోగించింది.

రత్నపాదుడి దగ్గరికి వచ్చిన కేసరిణి.. "ఆర్యా! మీ వేషం చూస్తుంటే భూసురులని తెలుస్తున్నది. మా నగర ప్రజలకు ఆశ్చర్యకరమైన వింతలను కనబరిచినవారు తమరే అనుకుంటాను. మా మహారాణి మీ క్షేమం తెలుసుకుని రమ్మంది" అని చతురంగా మాట్లాడింది కేసరిణి.

కొన్ని విలువైన బహుమతులను కూడా సమర్పించింది. అందుకు రత్నపాదుడు మెత్తబడకుండా.. "ఓహో! నువ్వు కేసరిణివా? మీ మహారాణి ఆతిథ్యానికి సంతోషించాను. మాది దక్షిణ దేశం. దేశాటన చేస్తుంటే మీ ఏలికసాని మాయావిద్యా ప్రాభవాన్ని గురించి అందరూ చెప్పుకోగా విని వచ్చాను. అవును గానీ, నేను చూపించిన వింతలకు, మీ మహారాణి ప్రతిజాలం ఏమీ చేయలేదేం?!" అన్నాడు.

అప్పుడు కేసరిణి వినయంగా.. "అయ్యా! మీ సామర్థ్యం అనన్య సామాన్యమైనది కదా! మీ ప్రభావంలో వెయ్యోవంతు కూడా మా కాంతిసేన వద్ద లేదు. ఇప్పుడామె మిమ్మల్ని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉంది. విద్యలలో తనను ఎవరు ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని గతంలోనే ఆమె ప్రతిజ్ఞ చేసింది. కనుక రాజ్యలక్ష్మితోపాటు ఆమెను కూడా చేపట్టండి" అని విన్నవించింది.

రత్నపాదుడు పరిహాసంగా నవ్వి.. "కేసరిణీ! మీ రాజపుత్రిక చరిత్రంతా నేను గతంలోనే విన్నాను. ఇదివరకు చాలామందిని ఇలాగే మోసగించిందట కదా! మీ మాయలో పడటానికి నేను భద్ర శరభులు, శంతన వీరసేనుల వంటివాణ్ని కాను. ఆమె టక్కు - టమారాలు నాముందు చెల్లవు. మర్యాదగా మా గురుపుత్రుణ్ని విడుదల చేయకపోతే, మీ నగరాన్ని నట్టేట్లో ముంచిపోతాను" అన్నాడు.

"ఆర్యా! మీవద్ద నిజం దాచడం ఎందుకు? మేము చాలామంది వంచకులను మోసగించిన మాట నిజమే! తన మాయకు లోబడకుండా మిగిలిన వారినే వివాహం చేసుకోవాలని మా కాంతిసేన కోరిక. మీరు అన్నిటికీ అతీతులు కాబట్టే మిమ్మల్ని వరించింది" అని మరోసారి చెప్పింది కాంతిసేన.

"నేను మీ రాజపుత్రికను పెళ్లాడదలుచుకున్నప్పుడు కదా ఇదంతా. నాకు ఆమెపై అనురాగం లేదు. నాతో వాదించడం మాని, మా గురుపుత్రుణ్ని విడిపించి తీసుకురా" అని హుంకరించాడు రత్నపాదుడు.

కేసరిణి పోయి, కాంతిసేనకు అంతా నివేదించింది. ఆమె మరికొన్ని మాయోపాయాలు పన్ని, రత్నపాదుణ్ని లొంగదీయాలని ప్రయత్నించింది. కానీ, సఫలం కాలేదు. చివరికి కాంతిసేనే స్వయంగా అతని వద్దకు వెళ్లి, నమస్కరించి నిలబడింది.

"ఆర్యా! మీరు ఎరుగని ధర్మాలుండవు. భద్రుడు, శరభుడు ఉత్తమవంశంలో జన్మించిన వారైనా.. ఆ విద్యలకు అర్హులు కారు. టక్కరి %--% టమారి గజదొంగలు. వారి వద్ద మాయా విద్యలుంటే లోకానికి ఎంతటి అపకారమో ఆలోచించారా?! వీరసేనుడు రాజపుత్రుడే అయినా విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను అవమానించాలని ప్రయత్నించాడు. ఇక మీ గురుపుత్రుని చాపల్యం మీకు తెలియంది కాదు. వీళ్లందరినీ నేను పరాభవించక పోతే నా రాజ్యాన్ని నేను కాపాడుకోలేను. అటువంటి దుర్జనుల వద్ద అటువంటి విద్యలు ఉండకూడదు. కానీ, మీరు ఉత్తములు కనుక, అన్ని విద్యలూ ఉండవచ్చు. మీకిప్పుడే నా విద్యలను ధారపోస్తున్నాను. దయచేసి తీసుకోండి. మీ గురుపుత్రుణ్ని కూడా విడుదల చేస్తున్నాను" అని అతని హృదయం కరిగేలా మాట్లాడింది."నీ విద్యలు మాకు అవసరం లేదు. మా గురుపుత్రుణ్ని విడుదల చేయి. అతను నీమీద మనసుపడ్డాడు కనుక, అతణ్ని వివాహమాడు" అన్నాడు రత్నపాదుడు.

"అయ్యా! సర్వజ్ఞులైన తమరే ఇలా సెలవివ్వడం ఆశ్చర్యంగా ఉంది. అధమునికి ఆలిగా ఉండటం కంటే, ఉత్తమునికి దాసిగా ఉండటం మేలని పెద్దలు చెబుతారు. అదీకాకుండా నన్ను విద్యలలో ఓడించిన వాడినే పెళ్లాడతానని ప్రతిజ్ఞ చేశాను. వ్రతభంగానికి ఒప్పుకోలేను" అని సమాధానం ఇచ్చింది కాంతిసేన.ఆమె మాటలను రత్నపాదుడు ఖండించాడు. దాంతో వారిమధ్య వాదం పెరిగింది. అది ఎంతకూ తెగలేదు. చివరికి జలంధరుడు వచ్చి, వారికి రాజీ కుదిర్చాడు.

గురువు ఆజ్ఞ మేరకు రత్నపాదుడు, కాంతిసేనను వివాహం చేసుకున్నాడు. కామందకుడు ప్రధాని అయ్యాడు. భద్ర, శరభులు, శంతనుడు పరిహాస సఖులుగా నియమితులయ్యారు. వీరసేనుణ్ని సామంతునిగా చేసుకుని, రత్నపాదుడు చాలాకాలం హాయిగా రాజ్యం చేశాడు.

# నానమ్మ పురాణం-1



ఏ'నానమ్మ గురించి రాయడం మొదలుపెడితే.. ఓ పెద్ద గ్రంథమే అవుతుంది. నానమ్మకు కొన్ని పనుల విషయంలో పేటెంట్ ఉండేది. వాటిని మటుకు చాలా అందంగా, పరిపూర్ణంగా చేసేది. మిగతావాటి సంగతి నాకు తెలియదు.ఇంట్లో బావినిండా నీళ్లు, చేద బొక్కెన ఉన్నా.. ఎందుకోగానీ నీళ్లు చేది చిన్నచిన్న బిందెలు, చెంబుల్లో నింపి మూతలు పెట్టి ఉంచడం ఆమెకిష్టం. తెల్లవారి ఉదయాన్నే వాడని నీళ్లను పారపోసి మళ్లీ చేది నింపేది. నాకూ, అక్కకూ పొద్దున్నే మొహాలు కడుక్కోవడానికి చెంబుల్లో నీళ్లు చేది ఉంచేది. ఇక చలికాలం అయితే నీళ్లు మరీ చల్లగా ఉంటాయని.. కట్టెల పొయ్యి మీది కొప్పెరలో కాగుతున్న నీళ్లకు కొన్ని చన్నీళ్లు కలిపి గోరువెచ్చగా ఇచ్చేది. మేము తెచ్చుకుంటామని ఎంత చెప్పినా వినకపోయేది. మధ్యమధ్య ఆ పొయ్యిలో కట్టెలు జరిపి నిప్పులు తోడి చల్లార్చి, మళ్లీ కట్టెలు సర్ది మంట ఆరిపోకుండా చూసేది. ఆ బొగ్గులను పాలు కాచడానికి, పప్పు వండటానికి కుంపటి కోసం వాడేవారు. ఇంకా చిన్నప్పుడైతే చల్లారిన తరువాత పొయ్యిలో మెత్తటి బూడిద ఎత్తి, వస్త్రకాయిదం పట్టి మాకు పళ్లు తోముకోవడానికి ఇచ్చేది. అది ఎందుకో భలే రుచిగా ఉండేది. కట్టెల పొయ్యిలో ముందటి భాగంలో ఎక్కువ మంట తగలని చోట నిప్పులు బయటికి తోడి, వాటిమీద చిక్కుడు కాయలు కాల్చి, గింజలు ఒలిచి మాకు తినడానికి ఇచ్చేది.

నానమ్మ వారానికి ఒకసారి చల్ల చేసేది. రోజూ తీసి పెట్టిన మీగడంతా ఓ కుండలో వేసి, తాటికమ్మలతో చేసిన చుట్టకుదురుపై కుండను ఉంచేది. దాని మూతిని ఓ వదులు తాడుతో గుంజకు కట్టేది. కర్రతో చేసిన కవ్వపు చివరను కుండలో మీగడకు ఆనేట్టు ఉంచి.. పై చివరను మరో వదులు తాడుతో అదే గుంజకు కట్టేది. ఇక మధ్యలో రెండుమూడు చుట్లుగా కవ్వానికి తాడుచుట్టి.. రెండు చివర్లనూ ఒకసారి అటూ, ఒకసారి ఇటూ లాగుతూ చల్ల చిలికేది. వెన్న పడేదాకా అలా నిలబడి ఉండటమే కాదు, శ్రావ్యమైన గొంతుతో పాటలు కూడా పాడేది. 'చల్లజెయ్యి గొల్లభామ, నడుము తిప్పు నంగనాచి' పాట ఆమె దగ్గరే నేర్చుకుని.. మళ్లీ తన మీదే పాడేవాళ్లం. ఆమె అత్తగారి ఊరు గొల్లపెల్లి గనుక చిన్న నానమ్మను మేమే కాదు.. అందరూ 'గొల్లమ్మ' అనే పిలిచేవారు. "అఉయ్! నన్నే అంటున్నారే భడవలు!" అని మందలించేది.

చల్ల కవ్వం చేసే లయబద్ధమైన చప్పుడు, దాంట్లోంచి వెన్న రావడం, ఆ తరువాత దాన్ని వెచ్చబెట్టి నెయ్యి చేయడం.. ఇదంతా చూడటం మాకు ఇష్టంగా ఉండేది. సెలవురోజు గనుక అయితే.. ఆ పరిసరాల్లోనే తచ్చాడేవాళ్లం. అంతా అయ్యాక నానమ్మ మాకు పారిజాత ఆకులు తెంపి, వాటిల్లో వెన్న పెట్టేది. పైన పంచదార వేసేది. మేము లొట్టలేసుకుంటూ నాలుకతో అద్దుకుంటూ తినేవాళ్లం. పారిజాతం ఆకులు గరుగ్గా నాలుకకు గుచ్చుకునేవి. బాదం ఆకులుండగా పారిజాతం ఆకుల్లో ఎందుకు పెట్టేదో మాకు అర్థమయ్యేది కాదు. ఓ సారి అమ్మనడిగాను. మరి డౌట్స్ తీర్చుకోవాలిగా! "అమ్మా! నానమ్మ ఎందుకు గా బరుసు బరుసు చిన్న ఆకులల్ల వెన్న పెడ్తది?!" అని. అమ్మ నవ్వి "వెన్న ఆరోగ్యమే గానీ, ఆకలి గాకుండ కడుపుల మందం జేస్తదని గావొచ్చు. పెద్ద ఆకులల్ల పెడితె.. మీరు అట్లనే ఎక్కువ తింటరు గద! కృష్ణుడు జూడు.. వెన్న తినే ఉంటడు" అని చెప్పింది. అప్పటికి బుర్ర ఊపేశాను. ఈ మధ్య ఒకాయన బటర్ కాఫీ తాగితే బోలెడు శక్తి వస్తుందనీ, రోజంతా ఆకలేయదనీ చెపితే.. ఈ సంగతి కృష్ణుడికి అప్పుడే తెలుసన్నమాట అనుకున్నాను.

ఇక వెన్న తీశాక మిగిలిన ఆ పుల్లటి చల్లకోసం "గింతంత సల్ల పొయ్యిండ్రి!" అంటూ కొంతమంది రెగ్యులర్‌గా వచ్చేవారు. వాళ్లు సత్తుగిన్నెల్లో, మట్టి గురుగులో తెచ్చుకునేవారు. ఎవరైనా ఉత్త చేతుల్తో వచ్చినా "ఏంది!? చేతులూపుకొంట ఒచ్చినవ్? ఎండ్ల పొయ్యాలె?" అంటూ, తన దగ్గర స్టాక్‌లో ఉన్న మట్టి గురుగుల్లో పోసి ఇచ్చేది నానమ్మ.

అయితే ఎందుకో గానీ, నానమ్మకు కొందరు వ్యక్తులంటే అస్సలు పడేది కాదు. వారిలో వీరన్న ఒకడు. ఆర్థికంగా బాగా చితికిపోయిన వ్యాపార కుటుంబం వాళ్లది. బహు సంతానం. వాళ్లమ్మ పేరు యశోదనే గానీ.. పాలు, పెరుగు కొనుక్కునే స్తోమత లేదు. నానమ్మ చల్లజేసే టైంకి కరెక్టుగా ఓ చెంబుతో వీరన్న వచ్చేవాడు. ఏమీ మాట్లాడకుండా అలా మనసాల మధ్య గచ్చులో నిలబడేవాడు. చల్ల చేయడం పూర్తయి నానమ్మ అటు ఇటు తిరుగుతూ.. ఎటుపోతే అటు వెనకే తిరిగేవాడు. నానమ్మ చూసినా చూడనట్టు నటించేది. ఎప్పటికో గానీ.. "యేముడుది? ఏం గావాలె?!" అనడిగేది. ఆ మాటకే అతని మొహం గుమ్మడి పువ్వులా విచ్చుకుని..

"సల్ల.. సల్ల పొయ్యిమన్నది మా అమ్మ!" అనేవాడు.

"సడె చక్కదనం! బర్రెకు గింతంత తవుడు తెచ్చి పెట్టేది లేదుగాని, చల్ల పొయ్యాల్నా? మీ నాయిన గిర్నీలనే పని జేస్తుండె.. తవుడు తెస్తేంది పిలగా?!" అని అతని స్థాయికి మించిన సవాల్ విసిరేది నానమ్మ. కార్యసాధకుల గొప్ప లక్షణం సంయమనం. అది బోలెడంత ఉండేది వీరన్నకు. చిరునవ్వుతో అలాగే నిలబడేవాడు. ఈలోగా నాన్న చూసి.. "పాపం! గింత చల్లనట పొయ్యరాదే ఆ పిల్లగానికి!" అనేవాడు. దానికి నానమ్మ వెంటనే.. "ఆ! పోస్త తియ్! నా చేయి తీరలేదు. తొందరేంది!" అనేది. నాన్న అటు వెళ్లగానే వీరన్నను చూసి.. "నా ఎదురుంగ ఎందుకు నిలబడుడు?! కాస్త పక్కకు నిలబడు!" అనేది చిరాకుగా. వీరన్న చిరు నవ్వును మాత్రం వదలక పోయేవాడు. మొత్తానికి నానమ్మ చల్ల పోసిన తర్వాత తీసుకుని మరీ వెళ్లగలిగేవాడు. ఆ తర్వాత రోజుల్లో బతుకమ్మ పండుగలప్పుడు వాళ్ల చెల్లెలు తంగేడు పువ్వు కోసం మా ఇంటికి వచ్చేది. కానీ, ఆమెకు ఇలాంటి అనుభవం ఎదురయ్యేది కాదు. మేముగానీ నాన్నగానీ వెంటనే ఓ సంచిలో తంగేడు పువ్వులు ఇచ్చి పంపించే వాళ్లం. ఎందుకో మరి నానమ్మ వీరన్నకు మాత్రమే అలాంటి ట్రీట్‌మెంట్ ఇచ్చేది.

# ఇనాంల పిచ్చి ఉన్న రాజు చేసిన పని తెలిస్తే నవ్వకుండా ఉండలేరు!



ఎన్కట ఒక రాజు ఉండేటోడు. ఆయినెకు అయిందానికి, కాందానికి ఇరాం లేకుంట ఇనాంలిచ్చుడు పిస ఉంటుండె. మోక దొరికితె సాలు సబలున్న చప్రాసికెల్లి జాగిద్దారు దాంక.. ఎవ్వలు ఊకుండెటోల్లు గాదు. దొరికిన కాడికి బరుకుదురు. పాపం.. ఆపెతందుకు మంత్రి మాలెస్క కోశిష్ జేత్తుండె.. ఒక్కోపారి యాట్టకస్తుండె. ఒకసారి రాజు కొంతమందితోని అట్లట్ల తిరిగద్దమని అడివిలకు వోయిండు. తిరుగుతుండంగ ఒక శెట్టుమీన ఆయినెకు ఒక కొత్త పచ్చి గనవడ్డది. ఎంటనే సిపాయిలకు జెప్పి.. దాన్ని వట్టిచ్చి తెప్పిచ్చుకున్నడు. అది కొత్తగ గనవడవట్టె.. దాని పేరు కోసం అందర్ని ఇచారం జేసిండు. ఎవ్వలు జెప్పలేదు.ఆయినె కత ఎర్కనేగదా! ఆండ్లకెల్లి ఒకడచ్చి.. "రాజా! కొత్తది గద.. దాని పేరు దాన్నే అడుగుతె మంచిగుంటది" అంట వంగివంగి దండాలు వెట్టిండు. "మస్తు జెప్పినవ్!" అంట చెయ్యికున్న బంగారు కంకణం దీసి.. ఆనికి ఇనామిచ్చిండు రాజు. అటెన్క.. "నీ పేరేంటిదంట?" అంట పచ్చిని అడిగిండు. అది సప్పుడు జెయ్యలె. అంతట్లకే ఇంకో ఇకమతులోడు.. "రాజా! దీనికి చెవులు ఉండయి గద.. గందుకే అది మాట్లాడ్తలేదు. లేకుంటే సర్కార్ విలుత్తె గమ్మునుంటదా?" అంట ఇకిలించుకుంట జెప్పిండు. 'శభాష్!" అంట మెచ్చుకుని.. ఆనికి ఇంకో చెయ్యికున్న కంకణం ఇచ్చిండు రాజు. గిట్ల పచ్చి మీదికెల్లి ఆడున్నోల్లంత నపరో ముచ్చట జెప్పి.. దొరికిన కాడికి బరుక వట్టింర్రు. ఇగ ఇట్నే ఇడిసివెడ్తె.. పెయ్యిమీద బట్టగూడ మిగులదని మంత్రి ఆలోచన జేసిండు. ఆ పచ్చిని ఇడిసి పెట్టుమని సిపాయికి ఇశార జేశిండు. సిపాయి ఇడిసెటాల్లకు.. అది తుర్రుమంట ఎగిరిపేయింది. "అయ్యో!" అంట రాజు బాద వడ్తుంటే, మంత్రి సముదాయించుకుంట.. "రాజా! అది మాట్లాడ్తలేదు. దానికి పేరు లేదు. మీదికెల్లి హుజూరైన మీ మాటనే ఇంటలేదు. ఇసొంటి పాగల్ పచ్చి మనకెందుకు? పోవుడే నయ్యం" అన్నడు. "శభాష్! మంత్రి.. మంచిగ చెప్పినవు. అది మనకెందుకు?" అంట మంత్రి ఈపుల గొట్టి.. అన్ని వోంగ మిగిలిన బంగారి మొల్తాడును మంత్రికి ఇనాం ఇచ్చిండు. మంత్రికి ఏం జెయ్యాల్నో సమజ్‌గాక.. మొల్తాడును తీస్కోని దండం బెట్టిండు.

# బాల్యం కోసం.. రోబోటిక్స్!








సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహరా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు.
సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహరా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులనూ రోబో విద్యలో రాటుదేలుస్తున్నారు.

**ఆ అనుభవాలు ఆమె మాటల్లోనే..**

మాది హనుమకొండ. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో పీజీ చేశాను. పెండ్లి తర్వాత మా ఆయన రవికుమార్ అమెరికా వెళ్లారు. ఆయనతోపాటు నేనూ బయల్దేరాను. నాలుగేండ్లపాటు అక్కడే ఉన్నాం. మా పిల్లలు.. సుహాస్, ఆర్ణవ్ చదువుకుంటున్న స్కూల్‌లోనే వలంటీర్‌గా చేశాను. అక్కడి విద్యార్థులు రోబోటిక్స్‌లో చాలా ముందుంటారు. ఆ స్థాయి పరిజ్ఞానాన్ని మన పిల్లలకూ అందించాలనిపించింది. స్వదేశంపై మమకారంతో 2011లో భారత్ తిరిగొచ్చేశాం. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటున్నాం. అమెరికా నుంచి వస్తూ ఓ రోబో తీసుకొచ్చాను. రోబోటిక్స్ నిపుణుల సహకారంతో ఏడాదిపాటు రోబోల పనితీరు అధ్యయనం చేశాను. నా పిల్లలకు రోబోటిక్స్‌పై అవగాహన కలిగించేందుకు మంచి సంస్థల కోసం చాలా ప్రయత్నించాను. ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆ బాధ్యత నేనే తీసుకున్నాను. వాళ్లకు గురువుగా మారాను. కొద్దిరోజులకే ఆ శాస్త్రం మీద వాళ్లు పూర్తి పట్టు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఓ ఎగ్జిబిషన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కూడా నన్ను ప్రశంసించారు. రోబోటిక్స్‌ను పదిమందికీ చేరువ చేయమని ప్రోత్సహించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2016లో 'టిక్స్ రోబోటిక్స్' పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించాను.

**ఇరవై వేలమందికి పైగా..**

ప్రతి చిన్నారిలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికితీసి.. రోబోటిక్స్‌పై లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించడమే మా సంస్థ లక్ష్యం. ఇందులో భాగంగా వినూత్నమైన రోబోలకు ప్రాణం పోశాం. ఇక్కడ రూపుదిద్దుకున్న ప్రతి రోబో ప్రత్యేకమైందే. ఆరేండ్లు పైబడిన ఎవరైనా మా దగ్గర శిక్షణ తీసుకోవచ్చు. సొంతంగా రోబోలను ఆవిష్కరించవచ్చు.
ఈ ఏడేండ్లలో 20వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ రోబోటిక్స్‌పై అవగాహన పెంచుతున్నాం. వివిధ పోటీల కోసం పిల్లలతో ఇప్పటివరకూ రెండొందలకు పైగా రోబోలను తయారు చేయించాం. 'టిక్స్ రోబోటిక్స్'లో శిక్షణ పొందిన ఎంతోమంది పిల్లలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చూపుతున్నారు. అమెరికా, యూకే తదితర దేశాలలో శిక్షణ తీసుకున్న వారితో పోటీపడి మరీ, మనవాళ్లు గెలవడం సంతోషంగా అనిపిస్తున్నది. కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను వెనక్కి నెట్టి మియాపూర్, మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. ఇది ఎంతో మంచి పరిణామం. ఈ మార్పు గ్రామాల వరకూ విస్తరించాలి. పల్లెలు సైతం రోబోలను ఆవిష్కరించే రోజు రావాలి.

**వీహబ్ మద్దతు ..**

మా ప్రయత్నానికి వీహబ్ పూర్తి మద్దతు పలికింది. నెట్‌వర్కింగ్, మెంటర్‌షిప్ నా వ్యాపార విస్తరణకు దోహదపడ్డాయి. అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలలో సెమినార్‌లు నిర్వహించే అవకాశాలనూ కల్పించింది. ఇక్కడితో ఆగకుండా.. విదేశాలకు విస్తరించాలన్నది నా సంకల్పం. మహిళ కెరీర్‌ను, కుటుంబ బాధ్యతలను వేరువేరుగా చూడాలి. రెండిటికీ సమన్యాయం చేయాలి. ఇదే నా సలహా.

# రామ్మా చిలుకమ్మా..





చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. అంతేకాదు, చిటారుకొమ్మన గుసగుసలాడే గువ్వల జంటలు, చిగురుటాకుల మీద సందడి చేసే చిట్టిపిట్టలు.. ఇప్పుడు సొమ్ముల్లో అమరిపోతున్నాయి. 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' రామచిలుకంత రమ్యంగా అగుపిస్తున్నాయి.చిలుక జోస్యం.. రేపటిని తెలిపే ఓ నమ్మిక. చిలుక కొరికిన జాంపండు.. ఇష్టమైన వారికి తియ్యని కానుక. ఇక, చిలుకమ్మ నగలు కలికి చిలుకల కొలికికి అందమైన జోడీ. అతివ ముస్తాబులో ఇన్నాళ్లూ అగ్రతాంబూలం అందుకున్న నెమలి సొగసుల్ని తోసిరాజని, చిలుకలూ, గువ్వలూ ఆమె కంఠసీమలో కువకువలాడు తున్నాయి. నాజూకు వేళ్లమీద నాట్యమాడుతున్నాయి. కర్ణాభరణాలుగా కనువిందు చేస్తున్నాయి. రంగురంగుల పక్షిరాజ్యానికి ఇప్పుడామె రారాణి. పంచవన్నెల చిలుకలన్నీ ఆమె చెలికత్తెలు. వాటి చిన్నెలన్నీ చిత్రికబట్టి ఆమెను అలంకరించే పనిలో డిజైనర్లు మునిగిపోయారు.'ప్యారట్ జువెలరీ', 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' పేరిట వస్తున్న ఆభరణాలన్నీ అలా ఆమె కోసం ఆవిష్కరించినవే. ఈ తరహా నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు మొదలు చెవిదుద్దులు, లాకెట్లు, ఉంగరాలు, బ్రూచ్‌లు.. ఇలా ఎన్నో రకాలు ఉంటున్నాయి. బంగారంతో చేసినవీ, వజ్రాలు పొదిగిన వాటితో పాటు రంగురంగుల ఎనామిల్‌తో రూపొందించిన ఫ్యాన్సీ నగలూ, స్వరోవ్‌స్కీలాంటి విల ువైన రాళ్లతో చేసిన ముచ్చటైన సొమ్ములూ తయారవుతున్నాయి. నల్లపూసల్లోనూ విహంగాల సోకు విందుచేస్తున్నది. మొత్తానికి చిటారు కొమ్మన చిలుకమ్మా అమ్మాయి నగలో కులుకమ్మా అన్న చందంగా అందాల నగలు ముస్తాబవుతున్నాయి.



# సాహసమే ఆమె పంథా..

%మహిళలు సైన్యంలో తమను తాము నిరూపించుకునే అవకాశాలను దాదాపు పదేళ్ల న్యాయపోరాటం తర్వాత దక్కించుకున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మహిళలకు పర్మినెంట్ కమిషన్ పొందే అవకాశం కల్పించాలని చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు అనుకూలంగా ఈ తీర్పు రావడం వెనుక ఒక ప్రతిభావంతురాలి కృషి ఉంది. ఆమే ఐశ్వర్యా భాటి. న్యాయవిద్యలో బంగారు పతక గ్రహీత కూడా.. న్యాయస్థానంలో మరో లాయర్ మీనాక్షి లేఖితో కలిసి ఆమె ఈ కేసును వాదించారు. తాజాగా వచ్చిన తీర్పుతో మహిళలు ఆయా విభాగాల్లో కమాండ్ హోదా పొందేందుకు పోటీపడే అవకాశం కూడా లభించింది. దాదాపు 2003 నుంచి మొదలైన ఈ న్యాయపోరాటంలో మహిళలు ఎక్కడా తగ్గలేదు. ఫలితంగా వారు సైన్యంలో శాశ్వత ఉద్యోగాలు పొందేందుకు అవకాశం లభించింది. ఒకప్పుడు షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా 14 సంవత్సరాలు ఉద్యోగం చేసి సైన్యం నుంచి బయటకు వచ్చాక మరో ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ తాజాగా వచ్చిన తీరు అమలైతే పర్మినెంట్ కమిషన్ మానసికంగా, శారీరకంగా సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకుని శాశ్వత ఉద్యోగం పొందవచ్చు. మహిళా అధికారుల తరఫున ఆమె వాదనలో దిట్ట..సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు వివాహం తర్వాత కూడా అత్తింటి నుంచి ప్రోత్సాహం లభించింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ప్రాక్టీస్ కొనసాగిస్తోంది. ఇరవై సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ఆమె 'ఆధార్ చట్టబద్ధత', వాయుసేనలో మహిళలకు సమానహక్కులు వంటి ప్రతిష్టాత్మక కేసులను వాదించింది.లక్ష్యశుద్ధి ఉంటేనే.. గమ్యాన్ని చేరుకోగలం.. ఎగరడానికి రెక్కలు ఒక్కటే సరిపోవు.. తగిన సాహసం కూడా ఉండాలి.. అని ప్రముఖ న్యాయవాది ఐశ్వర్యా భాటి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చెప్పిన మాటలు. ఆమె పేరు సుప్రీం కోర్టులో తరచూ మార్మోగిపోతుంటుంది.



న్యాయవాద వృత్తిలో మహిళలు పెద్దగా రాణించలేరని ఎవరైనా అనుకుంటే గనుక ఈమె వాదించేటప్పుడు చూస్తే ఆ అపోహలు పటాపంచలైపోతాయి.
భాటి మాటల్లోనే ఆత్మవిశ్వాసం తొణికసలాడుతుంది. నిర్మాణాత్మకంగా ఆమె వాదనలకు ఎవరైనా ఫిదా అయిపోతారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో కులభూషణ్ జాదవ్ కేసు వాదించే ప్యానల్‌లో కూడా భాటి సభ్యురాలు. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టంపై అభ్యంతరం చెబుతూ దాఖలైన కేసులోనూ దళాల తరఫున ఆమే వాదించారు. తాజాగా మహిళా ఎన్ఎస్‌సీ అధికారులకు పర్మినెంట్ కమిషన్ ఇవ్వాలంటే దిల్లీ హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై మహిళా అధికారులకు అనుకూలంగా వాదించారు. ఈ కేసులో మహిళా అధికారులకు అనుకూలంగా సుప్రీం తీర్పు వెలువరించింది. దీంతో సైనిక దళాల్లో నిర్దేశించిన విభాగాల్లో 'కమాండ్ హోదా' పోస్టుల్లో నియామకానికి వీలు కల్పించడం వల్ల పురుష అధికారుల తరహాలో మహిళా అధికారులూ కంపెనీ, బెటాలియన్ వంటి విభాగాలకు నాయకత్వం వహించడానికి వీలవుతుంది.
ఐశ్వర్య చిన్న వయస్సుల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారు. జోథ్‌పూర్‌లో ఓ న్యాయవాదుల కుటుంబంలో జన్మించింది ఐశ్వర్య. తండ్రి సుప్రీంకోర్టులో న్యాయవాది. ఆమె సోదరుడు పుష్పేందర్ సింగ్ రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. దీంతో ఐశ్వర్య కూడా న్యాయవిద్య వైపే మళ్లారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లా సెంటర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా మూట్ కోర్ట్' పోటీలో 'బెస్ట్ స్టూడెంట్ అడ్వకేట్'గా నిలిచింది ఐశ్వర్య. జై నారాని వ్యాస్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యలో బంగారు పతకం సాధించింది. 1999లో ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించింది.గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు ఈమెను సీనియర్ అడ్వకేట్‌గా ప్రమోట్ చేసింది. రాజస్థాన్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళ ఈమే కావడం విశేషం. అప్పటికే 2017 నుంచి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా రెండు పర్యాయాలు పనిచేసింది. 'న్యాయవాద వృత్తిలో విజయాన్ని ఎప్పుడూ డబ్బుతో కొలవకూడదు. ప్రజల జీవితాల్లో వారు తెచ్చిన మార్పుతో కొలవాలి' అని చెబుతోంది ఐశ్వర్య.

# పోలీస్ టైలర్స్!




రండి.. వచ్చి చూడండి. చూసి నేర్చుకోండి. కత్తిరించడం కష్టం కాదు. నేర్చుకుంటే రానిది లేదు. కుట్టు మెషీన్ మీద కాలు పెట్టండి. మీ కాళ్ల మీద మీరు నిలబడండి. పైసలు సంపాదించండి. పదింతలు సంతోషంగా జీవించండి.. అంటూ పేదింటి ఆడబిడ్డల్ని ఆహ్వానిస్తున్నారు రాచకొండ పోలీసులు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కుట్టుపని నేర్పుతున్నారు.చదువు లేదు. పని నైపుణ్యం తెలియదు. ఇంట్లో ప్రోత్సాహం అంతంతమాత్రమే. స్థానికంగా అవకాశాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గోడల మధ్య బతుకీడ్చే మహిళల జీవితాల్ని అధ్యయనం చేయడానికి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌కే) సభ్యులు పహాడీషరీఫ్, బాలాపూర్‌లో ఇల్లిల్లూ తిరిగారు. సర్వే చేశారు. సలీమా (షీ టీమ్స్ డీసీపీ), లతా రామసుబ్రహ్మణ్యం (ఇన్ఫోసిస్), పోలీసు అధికారులు నిఖత్, సావిత్రి, వలంటీర్లు జయప్రకాశ్ రాజు, నందిత, కమల్, అమిత్ మరికొందరు ఆ గణాంకాలను విశ్లేషించారు. ఫలితాలు హృదయాలను కదిలించేలా ఉన్నాయి. దాదాపు 1200 కుటుంబాల్లో దారిద్ర్యం తాండవిస్తున్నది. ఏ ఇంటికి వెళ్లినా నలుగురు, అయిదుగురు పిల్లలు. సంపాదించేది మాత్రం ఒక్కరే. చిన్న గదిలో గంపెడు కుటుంబం. ఆ పేదింటిలో మగ్గే తల్లులకు ఉపాధి చూపిస్తామని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భరోసా ఇచ్చింది.

**సంకల్పానికి పరీక్ష**

ఒక అడుగు ముందుకుపడింది. మరో అడుగు ముందుకేస్తే వాళ్ల జీవితాలూ వేగంగా మారిపోతాయని (అప్పటి) రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ భావించారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించారు. అమలు బాధ్యత సలీమా (డీసీపీ, షీటీమ్స్), కరుణాకర్ రెడ్డి (షీ టీమ్స్, ఎస్ఐ)కి అప్పగించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేకుల షెడ్డు వెలిసింది. అందులో పది కుట్టు మెషీన్లు, కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లతో 'ఉమెన్ ఎంపవరింగ్ రూరల్ యాస్పిరెంట్స్ (షీఎరా)' కుట్టుపని శిక్షణ కేంద్రం సిద్ధమైంది. 4 అక్టోబరు 2022న శిక్షణ మొదలైంది. కుట్టుపని నేర్చుకునేందుకు 36 మంది వచ్చారు. కానీ ఎవరు బోధిస్తారు? శిక్షణ కోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. 'నాలుగు రోజుల్లోనే ఒక రకం దుస్తులు కుట్టడం నేర్పిస్తాం' అని చెబుతారు ఇన్‌స్ట్రక్టర్ అమీనా బేగం.'మొదటి రెండు రోజులు మార్కింగ్ నేర్పిస్తాం. తర్వాత కత్తిరించడం ప్రాక్టీస్ చేయిస్తాం. ఇక కుట్టడం అనేది మెషీన్ తొక్కినంత సులభం! చక్రం ఎంత స్పీడ్‌గా తిరిగితే డ్రెస్ అంత తొందరగా రెడీ అయిపోతుంది! ఆ తర్వాత మరో డ్రెస్ కోసం మార్కింగ్ నేర్పిస్తాం. ఇలా కుర్తా, పైజమా, పటియాలా, అంబ్రెల్లా టాప్, జాకెట్లు, పరికిణీలు, గౌన్లు, ఫ్రాక్‌లు కుట్టడం అలవాటు చేస్తాం. చివర్లో డీఆర్‌డీఏ అధికారులు టైలరింగ్ టెస్ట్ పెట్టారు. అందరూ పాసయ్యారు!' అని మొదటి బ్యాచ్ ముచ్చట్లు చెప్పారు అమీనా బేగం. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చింది! వాళ్లంతా ఇప్పుడు ఇంటి దగ్గరే నాలుగు రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**చిన్న కుటుంబం..**

కుట్టుపని శిక్షణ కోసం వచ్చే యువతుల కుటుంబాల్లో.. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, పెయింటర్లుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. కొంతమంది వీధి వ్యాపారులూ ఉన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 16 మందిలో అఫ్రీన్ బేగం ఒకరు. ఆమె పహాడీ షరీఫ్‌లో ఉంటున్నది. పదో తరగతి పాసైంది. పెళ్లి తర్వాత చదువు ఆగిపోయింది. భర్త సంపాదన కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులకే సరిపోతుంది. ఇరుకిరుకు గదిలో ఉంటున్నారు. ఇంటి దగ్గరే టైలరింగ్ పని చేసుకోవడానికి వాళ్లాయన ఒప్పుకొన్నాడు. క్లాసులకూ పంపిస్తున్నాడు. ఇప్పుడామె సంతోషానికి హద్దుల్లేవ్! 'మా బంధువుల్లో ఆడవాళ్లెవరూ సంపాదనా పరులు కాదు. నాతోనే మొదలు. నేను కూడా సంపాదిస్తాను కాబట్టి పిల్లల్ని బాగా చదివించు కుంటా. మంచి ఇల్లు కట్టుకుంటా. నన్ను చూసి మా ఆడబిడ్డ కూడా నేర్చుకోవాలనుకుంటున్నది.
వచ్చే బ్యాచ్‌లో చేరతానని చెప్పింది. మా పిల్లకు టైలర్ పని వచ్చని మా అమ్మ అందరితో సంతోషంగా చెప్పుకొంటున్నది. రేపు నా పిల్లలు కూడా అంతే సంతోషంగా ఉంటారు' అంటూ అఫ్రీన్ బేగం మురిసిపోతున్నది! ఆడవాళ్లూ పని చేస్తే వేడినీళ్లకు చన్నీళ్లు తోడైనట్టు పేదింటి కష్టాలు తీరిపోతాయని మగవాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. కారు చీకట్లలో కాంతి రేఖలాంటి 'షీ ఎరా' ప్రభావం మొదలైంది! వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నట్టు.. నస్రీన్ బేగం గడప దాటి కుట్టు మెషీన్ మీద కాలుపెట్టింది. 'కుట్టు పని నేర్చుకున్న తర్వాత.. మళ్లీ కాలేజీకి వెళ్తాను. బాగా చదువుకుని డాక్టర్ అవుతా' అంటున్నది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ జీవితంలో ఎదగాలనిపించిందట. పది పాస్ అయింది. ఆమె అన్నయ్య ఈ మధ్యే దుబాయ్ నుంచి వచ్చాడు. తన సాయంతో కాలేజీకి వెళ్లి చదువుకుంటానని నస్రీన్ చెప్పింది. తొలి బ్యాచ్ కొన్ని జీవితాలను మార్చింది, రెండో బ్యాచ్ కూడా అనేక జీవితాల్లో వెలుగులు నింపింది. ఇక మూడో బ్యాచ్ వంతు. కుట్టుపని, పట్టుదల.. రెండూ ఉంటే ఇక తిరుగేముంది. ఆర్థిక విజయం దిశగా తొలి అడుగే.